1St Year Happy Work Anniversary.

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 135 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 29 మార్చి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 135 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 29 Marchi 2025 PAGES : 8 PRICE : 5/-



## ప్రపంచం చూపు భారత్ వైపే

ఏఐ, డీప్ టెక్నాలజీకి కేంద్రంగా ఏపీని మార్చుతాం

ఏపీ తీసుకొచ్చిన ఐటీ పాలసీ దేశానికే మార్గదర్శిగా ఉంది

ఐఐటీ మద్రాస్ భాగస్వామ్యంతో ఏపీలో 'క్వాంటమ్ వ్యాలీ'.

సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ఇండియన్స్ ముందుంటారు.

అమెరికా దేశంలోని ధనిక ప్రాంతాల్లో తెలుగు, తమిళులే అధికం

-ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మద్రాస్‌లో జరిగిన ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్ కు ముఖ్య అతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు



చెన్నై

ఏపీ రాజధాని అమరావతిలో ఐఐటీ మద్రాస్ సహకారంతో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తామని, 1995లో హైదరాబాద్ హైటెక్ సిటీని స్థాపించిన విధంగా ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌ను ఏఐ, డీప్ టెక్నాలజీకి కేంద్ర బిందువుగా మార్చుతామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. భారతదేశంలో 65 శాతం మంది ఏఐ వినియోగిస్తున్నారని, ఇది ప్రపంచ సగటు 30 శాతం కన్నా అధికమన్నారు. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి కొత్త సాంకేతికతలో విద్యార్థులు ముందుండాలని సూచించారు. చెన్నైలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మద్రాస్‌లో జరిగిన ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్-2025కు సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సీఎం సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం ప్రసంగించారు. 1991లో వచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశ ముఖ చిత్రాన్ని పూర్తిగా మార్చేశాయి. చైనా ఆర్థిక సంస్కరణలతో ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. బ్రిటిష్ పాలకులు మనం దేశం నుంచి వెళ్తూవెళ్తూ ఇంగ్లీష్ భాషను మనకు వదిలేసి పోయారు. ఏపీలోని కోహినూర్ వజ్రాన్ని కూడా తీసుకెళ్లారు. టెలికాం రంగంలో - మిగతా3లో

## ఏపీలో నామినేటెడ్ పదవుల జాతర



47 మార్కెట్ కమిటీలకు సంబంధించి తెలుగు దేశం పార్టీ శుక్రవారం ఛైర్మన్లను ప్రకటన

47 మార్కెట్ కమిటీలకు గానూ.. సభ్యులతో కలిపి 705 నామినేటెడ్ పదవులు భర్తీ

37 టిడిపి, 8 జనసేన, 2 బీజేపీ కేటాయింపు

విజయవాడ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల జాతర మొదలైంది. 47 మార్కెట్ కమిటీలకు సంబంధించి తెలుగు దేశం పార్టీ శుక్రవారం ఛైర్మన్లను ప్రకటించింది. 47 మార్కెట్ కమిటీలకు గానూ.. సభ్యులతో కలిపి 705 నామినేటెడ్ పదవులు భర్తీ చేయనుంది. - మిగతా3లో



## మయన్మార్‌ను కుదిపేసిన భూకంపం

- మయన్మార్‌ను అన్ని విధాలుగా ఆదుకుంటాం : ప్రధాని మోదీ
- భూకంపంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి
- మయన్మార్, థాయ్‌లాండ్‌లను భూకంపం కుదిపేసింది
- భూకంపం ధాటికి భవనాలు ఊగాయి
- బహుళజాతి భవనాలు నేల మట్టమయ్యాయి.

## ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టిన మిమ్మల్ని చూసి గర్వపడుతున్నా'

- స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో విజయంపై వైఎస్ జగన్ హర్షం
- ఎల్లప్పుడూ పార్టీకి వెన్నుముకలా నిలుస్తున్న కార్యకర్తలకు నా హ్యాట్సాఫ్
- పార్టీ కేడర్ అభినందనలు తెలిపిన వైఎస్ జగన్



తాడేపల్లి

స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ఈ మేరకు వైఎస్ జగన్ తన సోషల్ మీడియా అకౌంట్'ఎక్స్' ద్వారా వైఎస్సార్‌సీపీ విజయంపై హర్షం వ్యక్తం చేశారు.'స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు పనిచేయటం హర్షించదగ్గ విషయం. స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో కూటమి పార్టీలకు ఎలాంటి బలం లేకపోయినా.. చంద్రబాబు గారు అధికార అహంకారాన్ని చూపి, పోలీసు యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసినా..కేసులు పెట్టినా, ఆస్తులు ధ్వంసం చేస్తామని, బంధువుల ఉద్యోగాలు తీసేస్తామని..జీవనోపాధి దెబ్బతీస్తామని భయపెట్టినా, ఎన్ని ప్రలోభాలు పెట్టినా వాటన్నింటినీ బేఖాతరు చేస్తూ మన పార్టీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు - మిగతా3లో

## పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధికి చర్యలు

- నీతి ఆయోగ్ ప్రతినిధి బృందంకు వివరించిన సిఎస్ విజయానంద్
- సమర్థవంతమైన ఇంధన పరివర్తన కోసం వ్యూహాత్మక రోడ్‌మ్యాప్ రూప కల్పన
- 2024 ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ కింద 160 గిగావాట్ల కు మించి పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని నెలకొల్పేందుకు లక్ష్యం
- రాష్ట్ర ప్రభుత్వం పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధికి పెద్దఎత్తున చర్యలు



విజయవాడ

రాష్ట్రంలో ఇంధన రంగంలో తీసుకురానున్న వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌పై నీతి ఆయోగ్ ప్రతినిధి బృందం శుక్రవారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తో భేటీ అయింది. ఈసమావేశంలో ముఖ్యంగా ఖర్చు - సమర్థవంతమైన ఇంధన పరివర్తన కోసం వ్యూహాత్మక రోడ్‌మ్యాప్ రూప కల్పనకు తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా సిఎస్ విజయానంద్ మాట్లాడుతూ 2047 నాటికి రాష్ట్రంలో నికర సున్నా లక్ష్యాలను సాధించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను నీతి ఆయోగ్ ప్రతినిధి బృందానికి వివరించారు. ముఖ్యంగా 2024 ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ కింద 160 గిగావాట్ల కు మించి పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని నెలకొల్పేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధికి పెద్దఎత్తున చర్యలు తీసుకుంటోందని - మిగతా3లో

## కేంద్రం సంచలనం.. ఇక మీ మెసెజ్‌లు అన్నీ చదివేస్తారు

- మీ అకౌంట్ ఖాతాలకు వాట్సప్, ఈ మెయిల్‌తోపాటు టెలిగ్రాఫ్‌ను యాక్సెస్ చేసుకోవచ్చు
- ఆదాయపు పన్ను బిల్లు - 2025ను అనుసరించి ఈ తరహా చర్యలు ఉంటాయి
- క్రిప్టోకరెన్సీ వంటి వర్చువల్ ఆస్తులు విస్మరించబడకుండా చూసుకోవడానికి ఇది సహాయపడుతుంది



# ప్రపంచం చూపు ఇక భారత్ వైపే

-మొదటిపేజీ తరువాయి

అనేక మార్పులు వచ్చాయి. ఒకప్పుడు బీఎస్ఎన్ఎల్, వీఎస్ఎన్ఎల్ ఆధిపత్యం ఉండేది. సంస్కరణలు రావడంతో ప్రైవేట్ సంస్థలు కూడా టెలికాం రంగంలోకి వచ్చాయి. ఇదొక గేమ్ ఛేంజర్ అయింది. ప్రస్తుతం ప్రపంచం చూపు భారతదేశం వైపు మళ్లింది. రాబోయే రోజులంతా భారతదేశానివే. ఐఐటీ మద్రాస్ చాలా విషయాల్లో మొదటి స్థానంలో ఉంది. వివిధ రకాల ఆన్లైన్ కోర్సులు కూడా అందిస్తోంది. ఐఐటీ మద్రాస్ కొత్త ఆవిష్కరణలు,స్టార్టప్ అగ్నికుల్ కోస్మోస్, మైండ్‌గ్రో టెక్నాలజీస్ వంటి స్టార్టప్‌ల్లో నూతన పరిశోధనలు భారతదేశాన్ని అంతరిక్షం, సెమీ కండక్టర్ రంగాల్లో ముందుండేలా చేస్తున్నాయి. ఇక్కడి స్టార్టప్‌లు దాదాపు 80 శాతం సక్సెస్ అయ్యాయి. ఈ ఐఐటీలో తెలుగు రాష్ట్రాల విద్యార్థులు 40 శాతం దాకా ఉన్నారు.' అని సీఎం అన్నారు.

**అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్**

'1995లో నేను ముఖ్యమంత్రి అయ్యాక తర్వాత బిల్ గేట్స్‌ను కలవాలని అడిగినప్పుడు రాజకీయ నేతలతో సత్సంబంధాలు లేవని, కలవడం కుదరదని అన్నారు. అయినప్పటికీ ఆయనతో సమావేశం కావాలని ఒప్పించి దాదాపు 45 నిమిషాలు మాట్లాడాను. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ స్థాపించాలని బిల్ గేట్స్‌ను కోరాను. ఇప్పుడు మైక్రోసాఫ్ట్‌కు తెలుగువాడైన సత్య నాదెళ్ల సీఈఓగా ఉన్నారు. 2014లో భారత్ పదో ఆర్థిక వ్యవస్థగా ఉండేది. ఇప్పుడు ఐదవ స్థానానికి ఎగబాకింది. మనమంతా మరింత కృషి చేస్తే ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుంది.

**అక్కడ తెలుగు, తమిళులే ఎక్కువ**

భారతదేశానికి జనాభా గొప్పవరం లాంటిది. మన దేశానికి ఇంకో 40 ఏళ్ల దాకా జనాభా సమస్య ఉండదు. దక్షిణ భారతదేశంలో కూడా జనాభాను పెంచాల్సి ఉంది. అమెరికా దేశంలో అత్యధిక తలసరి ఆదాయం మన దేశీయులదే. అక్కడి ధనిక ప్రాంతాల్లోకి వెళ్లి చూస్తే తెలుగు, తమిళం వారే ఎక్కువ మంది ఉంటారు. భారతీయులు సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ముందుంటారు. సిలికాన్ వ్యాలీ, నాసా, వాల్ స్ట్రీట్‌లలో భారతీయుల ఆధిపత్యాన్ని



సాధిస్తున్నారు.

**ఎనర్జీ రంగంలో ఏపీ ముందు**

ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ఎనర్జీ రంగంలో అన్ని రాష్ట్రాల కంటే ముందుంది. భవిష్యత్తులో ఏపీ రూ.2 రూపాయలకే యూనిట్ విద్యుత్తు ఉత్పత్తి చేస్తుంది. భారతదేశం మొత్తం 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యం ఉంటే, ఇందులో 160 గిగావాట్లు ఒక్క ఏపీలోనే ఉత్పత్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించుకున్నాం. ఎనర్జీలో రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి 7.5 లక్షల ఉద్యోగాల సాధనే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ యూనిట్ స్థాపిస్తోంది. రిలయన్స్ బయోఎనర్జీ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెడుతోంది. రాబోయే రెండేళ్లలో 20 లక్షల ఇళ్లపై రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు చేస్తున్నాం.

**ఏపీ ఐటీ పాలసీ దేశానికే మార్గదర్శి**

అభివృద్ధి సాధించాలంటే సుస్థిర పాలన అవసరం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఐటీ విధానం దేశానికే మార్గదర్శకంగా నిలిచింది. ఏఐ వినియోగాన్ని మరింత ప్రోత్సహిస్తాం. భారతదేశం డేటా సేకరణలో ముందుంది. నేను చేతి వేలుకు పెట్టుకున్న రింగ్ నా ఆరోగ్యం ఎలా ఉందో కూడా ట్రాక్ చేస్తుంది. ఆంధ్రప్రదేశ్‌ను ఇన్నోవేషన్‌కు కేంద్రంగా మార్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ప్రూఫ్-ఆఫ్-కాన్సెప్ట్ అవకాశాలను కల్పిస్తాం. భారతదేశ ఆధునిక టెక్నాలజీ, సరైన నాయకత్వంతో అభివృద్ధి చెందుతుంది.' అని సీఎం అన్నారు. ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.కామకోటి మాట్లాడుతూ... సైబరాబాద్ అభివృద్ధికి మార్గదర్శకుడు చంద్రబాబు నాయుడు అని ప్రశంసల వర్షం కురిపించారు.

# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా పిఠాపురం

**కాకినాడ :** ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గంపై పెద్దగా దృష్టి పెట్టడం లేదనిపిస్తుంది. అన్నీ తెలిసి మౌనంగా ఉంటున్నారా? లేక వాటంతట అవే సర్దుకుంటాయని భావిస్తున్నారో తెలియదు కానీ పవన్ కళ్యాణ్ మౌనం మాత్రం పిఠాపురం టీడీపీ నేతలకు ఎక్కడో కాలుతున్నట్లే కనపడుతుంది. వరసగా జరుగుతున్న ఘటనలు చూస్తుంటే పవన్ కళ్యాణ్ కు అన్నీ తెలిసి జరుగుతున్నాయని అనుకోవాలని తెలుగు తమ్ముళ్లు భావిస్తుంటే, పవన్ వస్తే అంతా సెట్ రైట్ అవతుందని జనసైనికులు చెబుతున్నారు. అసలు పిఠాపురం నియోజకవర్గాన్ని ఎందుకు జనసేన నేతలు ఇంత కాంట్రవర్సీతో కొని తెచ్చుకుంటున్నారన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. పిఠాపురంలో జనసేన ఆవిర్భావ సభకు ముందు నుంచే టీడీపీ, జనసేనల మధ్య వార్ ప్రారంభమయినట్లు కనిపిస్తుంది. ఎలాగంటే మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ పిఠాపురం అంటే పవన్ కళ్యాణ్ అడ్డా అని అనడం, అక్కడ మరో నేతకు అవకాశం లేదని చెప్పడం వివాదంగా మారింది. నాదెండ్ల మనోహర్ అలాంటి వ్యాఖ్యలు చేశారంటే పవన్ కళ్యాణ్ కు తెలియకుండా చేశారని అనుకోలేం. అందులో పవన్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కావడంతో ఏం మాట్లాడినా జనసేన నేతలు ఆచితూచి మాట్లాడతారు. నాదెండ్ల మనోహర్ పవన్ కళ్యాణ్ అడ్డా పిఠాపురం అనడంతో వర్మతో పాటు అనేక మంది టీడీపీ నేతలకు కొంత ఇబ్బందికరంగా మారింది. తర్వాత ఆవిర్భావ సభలోనూ నాగబాబు చేసిన వ్యాఖ్యలు మరింత ఆజ్యాన్ని పోశాయి. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ గెలుపునకు పవన్ ఒక కారణమయితే, జనసేన క్యాడర్ మరో కారణమని, ఎవరైనా తామే పవన్ విజయానికి కారణమని భావిస్తే వారి ఖర్మ అని చేసిన వ్యాఖ్యలు వర్మతో పాటు టీడీపీ స్థానిక నేతల్లో గునపాలు దిగినట్లయింది. దీంతో పాటు అదే సభలో పవన్ కళ్యాణ్ కూడా టీడీపీని అధికారంలోకి తెచ్చామని చెప్పి మరింత వివాదానికి తావిచ్చారు. అప్పటి నుంచి పిఠాపురం నియోజకవర్గంలో ఇటు టీడీపీ, అటు జనసేన నేతలు, క్యాడర్ మధ్య పొసగడం లేదన్నది యదార్థం. కానీ రెండు పార్టీల అగ్రనేతలు పిఠాపురం లో జరుగుతున్నవిషయాలను పట్టించుకోకపోవడంతో రోజురోజుకూ ముదురుతున్నాయి. తాజాగా పిఠాపురం జనసేన ఇన్ ఛార్జి మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిని టీడీపీ క్యాడర్ అడ్డుకుంది. నియోజకవర్గంలో ఆర్వో ప్లాంట్ ప్రారంభం సందర్భంగా ఇరు పార్టీల కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. తమ నేత వర్మకు ఈ కార్యక్రమానికి ఆహ్వానం అందకపోవడం వల్లనే టీడీపీ శ్రేణులు బరస్ట్ అయ్యారంటున్నారు. ఇలా పిఠాపురంలో రెండు పార్టీల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమంటుంది. కానీ పవన్ కళ్యాణ్ మాత్రం విభేదాలను మాపే ప్రయత్నం చేయకపోవడం కూడా టీడీపీ నేతలకు మరింత ఆగ్రహాన్ని తెప్పిస్తుంది. ఇంత జరుగుతున్నా తమ పార్టీ నేతలకు, క్యాడర్ కు సర్దిచెప్పాల్సిన పవన్ మౌనం పాటించడం వెనక వర్మను సైడ్ చేయాలన్న లక్ష్యమే కనిపిస్తుందన్న అభిప్రాయం పిఠాపురం టీడీపీ నేతల్లో మరింత బలపడుతుంది. మరి ఈ వివాదం ఎటు దారి తీస్తుందన్నది చూడాలి.

వరుస సమీక్షలు

పిఠాపురం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని, మౌలిక వసతుల కల్పన విషయంలో చురుగ్గా వ్యవహరించాలని అధికారులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు.



పిఠాపురం నియోజక వర్గంలో ఉప ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు, పిఠాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (పాడా) డైరెక్టర్ పర్యటించి అభివృద్ధి పనులపై సమీక్షించారు. తమ పర్యటన వివరాలను ఉప ముఖ్యమంత్రికి తెలియచేశారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నిధులతో చేపడుతున్న రహదారి పనులు, ఉపాధి హామీ కార్యక్రమాల అమలుపై పురోగతి నివేదికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని గ్రామాలు, పిఠాపురం మున్సిపాలిటీ, గొల్లప్రోలు నగర పంచాయతీల్లో తాగు నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఈ వేసవి సమయంలో నీటి సరఫరాకు ఎలాంటి అంతరాయాలు ఉండకూడదని, సమ్మర్ స్టోరేజి ట్యాంక్స్ దగ్గర తనిఖీలు చేయాలన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి వివిధ పథకాల ద్వారా నిధులు సమకూరుస్తున్నాము. వాటిని సద్వినియోగం చేసి ప్రజలకు మేలు చేసే బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని పవన్ తెలిపారు. అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి. ప్రతి వారం ఈ పనులపై సమీక్ష చేపడతాను. అధికారులు క్షేత్ర స్థాయి పురోగతిని నిశితంగా పరిశీలించాలి. పనుల నాణ్యత ప్రమాణాలను పరిశీలించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. తన కార్యాలయ దృష్టికి వచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు ప్రత్యేక వ్యవస్థ పని చేస్తోందని.. విద్యుత్ అంతరాయ సమస్య ఉందని తెలియగానే టిడ్కో గృహాల దగ్గర రూ.3 కోట్లతో 5 ఎం.వి.ఎ సామర్థ్యంతో కొత్త సబ్ స్టేషన్ పనులు చేపట్టామమన్నారు. అమృత్ 2.0 ద్వారా పిఠాపురం పట్టణంలో తాగు నీటి సమస్యలు పరిష్కరించేందుకు ఇప్పటికే పురపాలక శాఖ అధికారులతో సమీక్ష చేశామని పిఠాపురం ? ఉప్పాడ రైల్వే గేటు వద్ద ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపగలిగామమన్నారు. రూ.59.7 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఉపాధి హామీ పథకంలో రూ.40.2 కోట్లతో 444 రోడ్డు పనులు చేపట్టాము. అదే విధంగా 431 గోకులాలు పిఠాపురం నియోజకవర్గానికి ఇచ్చాము. పిఠాపురంలో ప్రభుత్వ ఆసుపత్రిని సి.హెచ్.సి. నుంచి ఏరియా ఆసుపత్రి స్థాయికి పెంచాము. అందుకు అనుగుణంగా రూ.38.32 కోట్లు నిధులు వచ్చాయి. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ ఏ విధంగా చూపుతుందో తెలిపేందుకు ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి నేతృత్వంలోని కేంద్రం ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులు సమకూరుస్తోంది. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మార్గదర్శకత్వంలో వాటిని సద్వినియోగపరుస్తున్నాము. ఈ క్రమంలో అధికారులు, ఉద్యోగులు సానుకూల దృక్పథంతో పని చేస్తే సత్ఫలితాలు వస్తాయన్నారు.నియోజకవర్గంలో శాంతిభద్రతల అంశంపై ప్రత్యేక సూచనలు చేశారు. పిఠాపురం నియోజక వర్గ పరిధిలో పోలీసింగ్ వ్యవహారంపై పత్రికల్లో వచ్చిన కథనాలను ఊటంకిస్తూ, నాలుగు పోలీస్ స్టేషన్లలో ఉన్న పరిస్థితిపై ఇంటెలిజెన్స్ నివేదిక తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవినీతికి పాల్పడుతున్న పోలీసు అధికారుల మూలంగా శాఖ చులకన అవుతోందన్నారు. ప్రజలను ఇబ్బందిపెట్టే నేరస్తులనే కాదు, వారికి అండగా ఉండే నాయకులను, పోలీసులను కూడా ఉపేక్షించకూడదన్నారు. తన దృష్టికి వచ్చిన కొన్ని అంశాలను వివరించి వాటిని సత్వరమే జిల్లా పోలీసు అధికారులకు తెలియచేయాలని తన కార్యాలయ అధికారులను ఆదేశించారు.

## పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధికి చర్యలు

-మొదటిపేజీ తరువాయి

దానిలో భాగంగా సోలార్,విండ్ విద్యుత్ ఉత్పత్తి, గ్రీన్ హైడ్రోజన్ విద్యుత్ ఉత్పత్తి రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించి పలు ప్రాజెక్టులు నెలకొల్పేందుకు కృషి చేస్తున్నట్టు సిఎస్ వివరించారు. ఇటీవల విశాఖపట్నం సమీపంలో ఎన్టిపిసి, ఎన్ఆర్ఇడిసిఎపి జెవి లచే ఇంటిగ్రేటెడ్ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడి వారి చేతుల మీదగా శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని సిఎస్ విజయానంద్ నీతి ఆయోగ్ బృందానికి వివరించారు. అలాగే కాకినాడలో గ్రీన్కో గ్రూప్ చే గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి %డ% ఎలక్ట్రోలైజర్ తయారీ, ఎపి జెన్కో సొంతంగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ తో జీవీ ద్వారా 6,000 ఎం.డబ్ల్యు సామర్థ్యానికి మించి పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు, ఇతర పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులు అభివృద్ధిలో ఉన్నాయని సిఎస్ విజయానంద్ నీతి ఆయోగ్ బృందానికి తెలిపారు. ఇంధన పరివర్తన ప్రణాళిక కింద మహారాష్ట్ర ప్రభుత్వానికి నీతి ఆయోగ్ అందిస్తున్న సేవలు, ఆ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను నీతి ఆయోగ్ బృందం సీఎస్ కు వివరించింది.ఇంధన పరివర్తన ప్రణాళిక కింద మహారాష్ట్ర ప్రభుత్వం ఎనర్జీ ట్రాన్సిషన్ ప్రణాళిక కింద నికర సున్నా లక్ష్య సాధనకు తీసుకుంటున్న చర్యలను నీతి ఆయోగ్ బృందం సిఎస్ కు వివరించింది. ఖర్చు-సమర్థవంతమైన ఇంధన పరివర్తనను సాధించడంలో ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న అవకాశాలను అందుకు మద్దతు ఇవ్వడానికి ?నీతి ఆయోగ్ ముందుకు వచ్చింది. అదే విధంగా 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెట్ జీరో లక్ష్య సాధనకు చేరుకోవడానికి, వ్యయ-సమర్థవంతమైన ఇంధన పరివర్తనను సాధించడంలో రాష్ట్రానికి పూర్తి మద్దతు ఇచ్చేందుకు సంబంధించి నీతి ఆయోగ్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందం(ఎంఓయు)?కుదుర్చుకునేందుకు నీతి ఆయోగ్ ముందుకు వచ్చింది. ఈ సమావేశంలో సిఎండి ఎపి ఇపిడిసిఎల్ ఐ పృథ్వీతేజ్, సిఎండి ఎస్పిడిసిఎల్ కె.సంతోషరావు, సిఎండి సిపిడిసిఎల్ ఎకెవి భాస్కర్ లతో పాటు నీతి ఆయోగ్ ప్రతినిధి బృందం అన్ను భరద్వాజ్, శిరీష్ సాంఖే, సుశ్రుత్ హెల్వాత్కర్, దీపక్ బవారీ,రోన్ని ఖన్నా, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టిన మిమ్మల్ని చూసి గర్వపడుతున్నా'

-మొదటిపేజీ తరువాయి

ధైర్యంగా నిలబడి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించుకున్నారు. లిడవిలువలకు, విశ్వసనీయతకు పట్టం కడుతూ ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, నాయకులను చూసి గర్వపడుతున్నాను. క్లిష్ట సమయంలో వీరు చూపించిన ధైర్యం పార్టీకి మరింత ఉత్తేజాన్ని ఇచ్చింది. ఈ ఎన్నికలను సమన్వయ పరుస్తూ గెలుపునకు బాటలు వేసిన వివిధ నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలు, జిల్లా అధ్యక్షులు, రీజినల్ కో-ఆర్డినేటర్లు మరియు పార్టీ కేంద్ర కార్యాలయ సిబ్బంది అందర్నీ అభినందిస్తున్నాను. పార్టీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎల్లప్పుడూ వెన్నుముకలా నిలుస్తున్న కార్యకర్తలకు నా హ్యాట్సాఫ్' అని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

## ఏపీలో నామినేటెడ్ పదవుల జాతర

-మొదటిపేజీ తరువాయి

ఇక, అభ్యర్థుల ఎంపికకు ప్రజాభిప్రాయ సేకరణ సైతం చేయనుంది. ప్రకటించిన 47 ఏఎంసీ ఛైర్మెన్ల పదవుల్లో 37 టిడిపి, 8 జనసేన, 2 బీజేపీ నాయకులకు దక్కాయి. టీడీపీ త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మెన్లను ప్రకటించనుంది. టీడీపీ గత ఏడాది సెప్టెంబరులో నామినేటెడ్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టింది. మహానాడు కంతా అన్ని పదవులు భర్తీ చేయాలని తెలుగు దేశం పార్టీ అధిష్టానం భావిస్తోంది. ఈ క్రమంలో టీడీపీ నుంచి పెద్ద సంఖ్యలో ఆశావాహులు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఏకంగా 60 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. తొలి జాబితాలో 20 కార్పొరేషన్ల చైర్మన్లతోపాటు మొత్తం 99 మందికి అవకాశం కల్పించారు. రెండో జాబితాలో మొత్తం 59 మందికి అవకాశం కల్పించారు.

## ఇలా అయితే ఎలా..

## తమ్ముళ్ల మథనం

**విజయవాడ :** నాటి ప్రభుత్వంలో వైఎస్ జగన్ నా ఎస్.సిలు, నా బీసీలు, నాఎస్టీలంటూ ప్రతి చోట నినాదాలు చేసేవారు. పేదరికంతో సంబంధం లేకుండా జగన్ నాడు తీసుకున్న కొన్ని నిర్ణయాలతో మిగిలిన వర్గాలు దూరమయ్యాయి. ప్రధానంగా రెడ్డి సామాజికవర్గంతో పాటు అగ్రకులాలన్నీ దూరం కాగా, నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీలన్నవారు కూడా జగన్ కు చేరువ కాలేదు. ఫలితంగా మొన్నటి ఎన్నికల్లో జగన్ దారుణంగా ఓడిపోయారన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. అన్ని వర్గాలను కలుపుకుని పోతూ, పేదరికంలో కులాలు, మతాలు చూడకుండా ఉండాలన్నది అందరి ఆలోచన. అలా చేయకపోబట్టే జగన్ తాను ఎన్ని సంక్షేమ పథకాలను అమలు చేసినా గెలుపును అందుకోలేకపోయారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు కూడా అదే తరహా రాజకీయాలు చేయడమేంటని టీడీపీలోని సోషల్ మీడియాలోనే ప్రశ్నిస్తున్నారు. చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాలతో కొన్ని వర్గాలు దూరమయ్యే అవకాశముందన్న హెచ్చరికలు వినపడుతున్నాయి. సోషల్ మీడియాలో కూడా తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తలు, నేతలు కూడా చంద్రబాబు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పోస్టులు పెడుతున్నారంటే అందుకు జాగ్రత్తలు పడాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెబుతున్నారు. లేకుంటే జగన్ కు పట్టిన గతే టీడీపీకి కూడా పడుతుందని తెలుగు తమ్ముళ్లు హెచ్చరిస్తున్నారు. అందుకే ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలంటూ చంద్రబాబుకు పరోక్షంగా హెచ్చరికలు జారీ చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఒక పోస్టింగ్ ఇలా కనపడుతుంది. "చంద్రబాబు చేసే పనులు ఇట్లాగే ఉంటాయి పవర్ హ్యాండ్ లూమ్ కి ఉచిత విద్యుత్ ఇవ్వచ్చు. కానీ చం నేతన్న ఇళ్లకు కూడా ఉచితంగా విద్యుత్తు ఇస్తానంటున్నారు. వాళ్ల ఓట్లు ఒక నాలుగు లక్షలు ఉంటాయి వీళ్ళకిస్తే మిగతా బీసీ కులాలు కోటి పైన ఓట్లు పోగొట్టుకుంటారు. హ్యూమన్ సైకాలజీ చదివి రాజకీయాల్లోకి రావాలి. ఆ వర్గం నాలుగు ఐదు లక్షలు ఓట్లలో మనకు ఒక 65% పడి ఉంటే జగన్ కు 35% పడి ఉంటాయి . చంద్రబాబు ఇప్పుడు ఉచిత విద్యుత్ ఇస్తానంటున్నాడు. ఇళ్ళకి ఆయన ఉచిత విద్యుత్తు ఇచ్చిన ఒక ఫైవ్ పర్సెంట్ మారుతాయి అంటే ఒక 25 వేల ఓట్లు మారుతాయి కానీ 30 నుంచి 40 లక్షల కోట్లు యాంటీ అవుతాయి. ఈ చిన్న లాజిక్ మర్చిపోతే ఎట్లా?" అని ప్రశ్నించారు. "మా ఊళ్లో కరుడుగట్టిన వైసిపి వాడికి సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చారు. అతనికి పని చేసి పెట్టారని 100 మంది కార్యకర్తలు యాంటీ అయిపోయారు" అంటూ పోస్టు వైరల్ గా మారింది.

## సజ్జల రామకృష్ణారెడ్డి, భార్గవరెడ్డిలకు ముందస్తు బెయిల్

**విజయవాడ :** సజ్జల రామకృష్ణారెడ్డి,ఆయన కుమారుడు సజ్జల భార్గవరెడ్డి ముందస్తు బెయిల్ పొందారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లపై అనుచిత వ్యాఖ్యల కేసులో ఇటీవల పోసాని కృష్ణమురళిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు పోలీసులకు తను మాట్లాడిన మాటలు, ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లపై ఉపయోగించిన భాష అంతా సజ్జల రామకృష్ణారెడ్డి, ఆయన కుమారుడు భార్గవ్ రెడ్డి ప్రోద్భలం వల్లనే మాట్లాడానని నేరం అంగీకరిస్తూ వాంగ్మూలం ఇచ్చారు. దీంతో తమనూ అరెస్టు చేసే అవకాశం ఉందని భావించి వీరిద్దరూ కోర్టును ఆశ్రయించారు. తమకు ముందస్తు బెయిల్ మంజూరు చెయ్యాలని కోరారు. వారి పిటిషన్ ను విచారించిన హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లెలో నమోదు చేసిన కేసులో అరెస్ట్ చేస్తారన్న ఆందోళన ఉందని వారు కోర్టులో వాదించారు. తాము అమాయకులమని, తమను అనవసరంగా ఈ కేసులో ఇరికిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసులో ఏ1గా ఉన్న పోసాని తమ పేర్లను వాంగ్మూలంలో చెప్పారని, అది తప్పు ఇందులో తమ పాత్ర ఉందని చెప్పేందుకు ఎలాంటి ఆధారాలు లేవని కోర్టు దృష్టికితీసుకెళ్లారు. రాజకీయ ప్రతీకారంతో తప్పుడు కేసులో ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. గుంటూరు జిల్లాలో, పులివెందులలో తమకు శాశ్వత నివాసాలు ఉన్నాయని, తప్పించుకుపోయే ప్రశ్నే లేదని, అవసరమైనప్పుడు దర్యాప్తు అధికారి ముందు హాజరవుతామని అన్నారు. కాబట్టి తమను ఈ కేసులో అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిలు మంజూరు చేయాలని కోర్టులో కోరారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

# ప్రకాశం

# జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం



రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 28)

ప్రకాశం జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి చెప్పారు. పీసీపల్లి మండలం దివాకరపురంలో స్థాపించే రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి శంఖుస్థాపన చేయడానికి ఏప్రిల్ 2వ తేదీన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, పారిశ్రామికవేత్త అనంత్ అంబానీ రానున్నారు. ఈ నేపథ్యంలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, ఇతర ఉన్నతాధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని పశ్చిమ ప్రాంతాలైన మార్కాపురం, గిద్దలూరులలో కూడా రిలయెన్స్ గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. కరువు ఛాయలు, వలసలు ఎక్కువగా వుండే పశ్చిమ ప్రాంతంలో ఈ పరిశ్రమలు రావడం వలన ఉపాధి లభిస్తుందని, అభివృద్ధి జరిగి భూముల విలువ పెరుగుతుందని, రైతులకు కూడా ఉపయుక్తంగా ఉంటుందని మంత్రి చెప్పారు. పలు కంపెనీలు ఈ ప్రాంతంలో తమ యూనిట్లు పెడతామని ముందుకు వస్తున్నాయని తెలిపారు.

కలెక్టరు మాట్లాడుతూ శంఖుస్థాపన కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను సమన్వయంతో చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ దిశగా శాఖల వారీగా తీసుకోవలసిన చర్యలపై దిశానిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కేశవర్ధన్‌రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ దేవానంద్, జడ్పీ సిఈఓ చిరంజీవి, డ్వామా పీడీ జోసఫ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# డబ్బులు వసూలు చేసే నకిలీ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 28)

అవినీతి నిరోధక శాఖ అధికారులమంటూ ప్రభుత్వ ఉద్యోగస్తులను బెదిరిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న, రిజిస్ట్రేషన్లు లేని నకిలీ సంస్థల పేరుతో ఆర్టీఐ యాక్ట్, మీడియా, మానవ హక్కుల సంస్థల పేరుతో కాల్స్ చేస్తూ బెదిరిపులకు పాల్పడితే అటువంటి వారి పై చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ శుక్రవారం ఓ ప్రకటనలో హెచ్చరించారు. జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగస్తులకు కొందరు వ్యక్తులు అవినీతి నిరోధక శాఖ అధికారులుగా నటిస్తూ ఉద్యోగస్తులను ఫోన్ కాల్స్ ద్వారా బెదిరిస్తూ, డబ్బులు అడుగుతుంటే అటువంటి మోసపూరిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. మీ పరిధిలో మీరు అవినీతికి పాల్పడ్డారని, ఏ క్షణంలోనైనా మిమ్మల్ని అరెస్టు చేస్తామని, లేదంటే తక్షణం కొంత డబ్బులు తెచ్చి ఇవ్వాలని అంటూ ఏ అధికారికి అయిన కాల్ చేసి బెదిరిస్తే లేదా అరెస్టు చేస్తే బెయిల్ ఇవ్వాల్సింది కూడా మేమే అని అంటూ నమ్మబలికే ప్రయత్నం చేసే వ్యక్తుల నకిలీ కాల్స్ పట్ల ప్రభుత్వ ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. అవినీతి నిరోధక శాఖ అధికారులు ఎప్పుడూ డబ్బులు డిమాండ్ చేయరని, అవినీతిశాఖ అధికారులు నేరుగా దాడులు చేసి స్వయంగా పట్టుకుంటారని, ఫోన్ చేయరని ఇటువంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఒకవేళ ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే, వారు ఖచ్చితంగా మోసగాళ్లేనని గుర్తించాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్రాల ఆధీనంలో రిజిస్ట్రేషన్లు కలిగిన, రిజిస్ట్రేషన్ లేని కొన్ని సంస్థల పేరుతో నకిలీ ఐడి కార్డులు సృష్టించుకుని మేము పలానా సంస్థ నుంచి వస్తున్నాం, మీ గురించి మాకు అంతా తెలుసు అని, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలను బెదిరింపు కాల్ చేస్తూ డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్న వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతులు పొందిన సమాచార హక్కు చట్టం సంస్థ వారు గాని, మానవ హక్కుల సంస్థల వారు గాని స్వచ్ఛందంగా పని చేయాలని, సమస్యల పరిష్కారం కోసం పని చేయాలని ఎటువంటి బెదిరింపులకు, డబ్బుల వసూళ్లకు పాల్పడకూడదన్నారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, ప్రజలను బెదిరింపులకు గురి చేస్తే వెంటనే సంబంధిత అధికారులకు, స్థానిక పోలీసులకు లేదా డయల్ 100, 112 కు లేదా పోలీస్ వాట్సాప్ నెంబర్ 9121102266 కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ మోసగాళ్ల గురించి సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.

# సూర్య సోలార్ ఎనర్జీ సొల్యూషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 28)

బాపట్ల జిబిసి రోడ్డు ఇన్కమ్ టాక్స్ ఆఫీస్ వద్ద రాజు నూతనంగా ఏర్పాటు చేసిన పీఎం సూర్య ఘర్ సోలార్ ఎనర్జీ సొల్యూషన్స్‌ను శుక్రవారం ఎమ్మెల్యే నరేంద్ర వర్మతో కలసి బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భావితరాల కోసం విద్యుత్‌ను ఆదా చేయాలనే మహా సంకల్పంతో అలాగే మనం ఎలక్ట్రిక్ వస్తువులను వాడుకున్న ఎలాంటి విద్యుత్ చార్జీలు లేకుండా మన అకౌంట్లోకి అదనంగా డబ్బులను వస్తాయని పియం సూర్య ఘర్ సోలార్ యోజన పథకాన్ని దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ ఆదా చేయడానికి సోలార్ పథకాన్ని ప్రోత్సహిస్తున్నాయని అలాగే ఈ పథకం ద్వారా ఎస్సీ,ఎస్టీ ప్రజలకు ప్రతినెల 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించేందుకు కేంద్రం ఇటీవల బడ్జెట్‌లో పథకాన్ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే, రూఫ్ టాప్ సోలార్ వ్యవస్థ ఏర్పాటుకు సబ్సిడీ నుంచి రాయితీతో కూడిన బ్యాంకు రుణాలు పొందవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో ఎస్సీ,ఎస్టీ ప్రజలకు పదివేల కలెక్షన్లు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఓసీ, బీసీ ప్రజలకు సబ్సిడీ ఉంటుందని బ్యాంకు లోన్లు కూడా అందిస్తుందని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సోలార్ కేటగిరీలో ఒక యూనిట్ రెండు యూనిట్లు మూడు యూనిట్లు, ఇలా కేటగిరీని బట్టి ఉన్నాయని, 1 కేడబ్ల్యూకి 70,000 చొప్పున ఉంటుందని అందులో 30 వేల రూపాయలు సబ్సిడీ ఉంటుందని, అలాగే 2కేడబ్ల్యూ తీసుకున్న వారికి రూ.60,000 సబ్సిడీ, 3కేడబ్ల్యూ తీసుకున్న వారికి రూ.78,000 వేలు సబ్సిడీ ఉంటుందని, అలాగే 3కే డబ్ల్యూ తీసుకున్న వారికి ప్రతి నెల రూ.2,000 రూపాయల వరకు మిగులు యూనిట్లుకు వారి బ్యాంకు అకౌంట్లో జమవుతాయని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలందరూ సూర్య ఘర్ (తరువాయి 4లో...)

# విద్యుత్ శాఖ మంత్రుల సమావేశానికి హాజరుకానున్న మంత్రి గొట్టిపాటి

ఆయా రాష్ట్రాల్లో డిస్కంల ఆర్థిక పరిస్థితులపై చర్చ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 28)

లఖ్‌నవూ వేదికగా శనివారం జరగనున్న విద్యుత్ శాఖ మంత్రుల సమావేశానికి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ హాజరుకానున్నారు. కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి శ్రీపాద యశోనాయక్ అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యుత్ శాఖ మంత్రులు హాజరుకానున్నారు. ఆయా రాష్ట్రాల్లో డిస్కంల ఆర్థిక పరిస్థితుల ఈ సమావేశంలో మంత్రులు చర్చించనున్నారు. బకాయిల కారణంగా అప్పుల ఊబిలో కూరుకుపోయిన డిస్కంలను ఏ విధంగా లాభాల బాట పట్టించి ముందుకెళ్లాలనే అంశాలపై మంత్రులు, సంబంధిత అధికారులు సమాలోచనలు చేయనున్నారు. అంతేగాక నష్టాల నుంచి రాష్ట్రాల డిస్కంలు కోలుకునేందుకు విద్యుత్ శాఖ మంత్రులు కేంద్రానికి పలు వినతులు చేయడంతో పాటు, కేంద్రం నుంచి వచ్చే పథకాలను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు సహాయ, సహకారాలు కోరే అవకాశం ఉంది.

# ముస్లిం మైనార్టీల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం

సింగరాయకొండలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి డోలా, ఎంపీ మాగుంట, మ్యారిటైం బోర్డు చైర్మన్ చైర్మన్ దామచర్ల సత్య



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మార్చి 28)

ముస్లిం మైనార్టీల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శుక్రవారం నాడు ప్రకాశం జిల్లా సింగరాయకొండలో ఇఫ్తార్ విందులో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఏపి మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ ముస్లిం సోదర, సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింలకు రంజాన్ మాసం పవిత్రమైనది. ధనిక, పేద తేడా లేకుండా ముస్లిం సోదరులందరూ మసీదుల్లో ప్రార్థనలు చేస్తారు. (తరువాయి 4లో...)

# ముస్లిం మైనార్టీల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం











సాటి మానవునికి మేలు చేయాలని ఖురాన్ చెప్తోంది. ముస్లిం మైనార్టీల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం. బడ్జెట్లో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి రూ.5,434 కోట్లు కేటాయించాం. హజ్ యాత్రకు రూ.14 కోట్లు కేటాయించాం. ఇమామ్‌లు, మౌజములకు ప్రతినెలా గౌరవ వేతనం ఇస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మసీదులు, షాదీ ఖానాలకు మరమ్మతులు చేస్తున్నామని అన్నారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఈ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించడం తనకు సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ముస్లింలకు ఎంపీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఏపి మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ నియోజకవర్గ ముస్లిం సోదరులతో కలిసి ఈ కార్యక్రమం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి బైపాస్ సర్జరీ తర్వాత మొట్టమొదటగా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేయడం సంతోషకర మన్నారు. ఆ అల్లా ఆశీర్వాదం ఈ రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని దామచర్ల సత్య ఆకాంక్షించారు.

# సూర్య సోలార్ ఎనర్జీ సొల్యూషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

సోలార్ కలెక్షన్లను బిగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా కలెక్టర్ జే. వెంకట మురళి, ఎస్ ఈ, జి ఆంజనేయులు, డిఈ జి భాస్కరరావు, ఏడీ శ్రీనివాసరావు, పట్టణ ఏఈ సాయి శ్రీనివాస్, రూరల్ ఏఈ కె శ్రీనివాసరావు, లైన్‌మెన్‌లు, టీడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.







## వేనూతల కాటంరాజు, గంగ భవాని తిరునాళ్లకు భారీ బందోబస్తు

### మార్కాపురం డీఎస్పీ యు నాగరాజు



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మార్చి 28)**

మండలంలోని గుండంచర్ల గ్రామం సమీపంలోని వెలసి ఉన్న శ్రీ వేనూతల కాటమరాజు గంగ భవాని స్వామీ తిరుణాళ్ల ఈ నెల 29వ తేదీన జరుగుతున్నందున, ఈ తిరుణాళ్లకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 70 వేల మంది పైగా భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, మార్కాపురం డిఎస్పి యు.నాగరాజు పర్యవేక్షణలో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకునేందుకు శుక్రవారం వేనూతల కాటంరాజు గుడిని సందర్శించి తిరుణాల నిర్వహించే కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. డిఎస్పి మాట్లాడుతూ తిరునాళ్లకు వచ్చే భక్తులకు పలు సూచనలు చేశారు. తిరుణాల అటవీ ప్రాంతంలో జరుగుతున్నందున మహిళలు ఎవరూ కూడా ఒంటరిగా రావద్దని, దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున ఒంటిపై ఆభరణాలు వీలైనంతవరకు పెట్టుకోకుండా రావాలని చిన్న పిల్లలతో వచ్చే తల్లిదండ్రులు ఎండలు ఎక్కువగా ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, దొంగతనాలు అరికట్టేందుకు మఫ్టీలో పోలీసు వారు ఉంటారని, గుడి ప్రాంతంలో పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ఎవరికైనా ఏదైనా సమస్య వస్తే వెంటనే పోలీస్ కంట్రోల్ నంబర్‌కు తెలియజేయాలని తెలిపారు.

# వెలుగొండ ప్రాజెక్టుకు 2 వేల కోట్లు కేటాయించాలి

### సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, మార్చి 28)**



పశ్చిమ ప్రాంత ఆశాజ్యోతైన పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు 2 వేల కోట్లు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం యర్రగొండపాలెం ఓలోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా రాష్ట్రం అప్పుల పాలయింది అని చంద్రబాబు నాయుడు తప్పుదోవ మాటలు మాట్లాడటం సరైన పద్ధతి కాదని అన్నారు. పులసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు 4 వేల కోట్లు కేటాయిస్తేనే పూర్తి అవుతుందన్నారు. ఈ బడ్జెట్లో 2 వేల కోట్లు కేటాయించి, రాబోయే బడ్జెట్లో మరో 2 వేల కోట్లు కేటాయించి వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి మీరు ఇచ్చిన హామీ నేరవేర్చాలని అన్నారు. నిన్న బడ్జెట్లో 309 కోట్లు వెలుగొండ ప్రాజెక్టుకు కేటాయించారు ప్రకాశం జిల్లా ప్రజానీకాన్ని అత్యంత దారుణంగా మోసం చేశారని ఆయన మండిపడ్డారు. వెలిగొండ ప్రాజెక్టుకు 4 వేల కోట్లు ఇవ్వని చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ప్రజానీకాన్ని మభ్యపెట్టడానికి పోలవరం నుంచి బనకచర్ల పేరుతోటి 84 వేల కోట్లతో గోదావరి, కృష్ణ, పెన్నా అనుసందానం చేస్తానని చెప్పటం సిగ్గు చేటు అన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చండి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి తప్పా ప్రజలను భ్రమలో ఉంచమాకండి అని అన్నారు. 2024, 2047 కు మధ్య లో రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి 45 లక్షల ఆదాయం వచ్చేటట్లు చేస్తానని చెప్పటం సిగ్గు చేటు అన్నారు. ఈనాడు ఏం చేస్తారో చెప్పకుండా 2047 నాటికి ఎవరు ఉంటారో ఎవరు పోతారో తెలియని పరిస్థితుల్లో ఈనాడు ఏం చేస్తారో ప్రజలకు చెప్పకుండా ప్రజలను భ్రమల్లో మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రకాశం జిల్లా సమగ్ర అభివృద్ధి కావాలన్నా, పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా ఈరోజు వెలుగొండ ప్రాజెక్టు ఏకైక శరణం అని ఆయన అన్నారు. మీరిచ్చిన బడ్జెట్ను పునః సమీక్షించి 2 వేల కోట్లు కేటాయించి 2026 నాటికి పూర్తి చేసి వెలుగొండ ప్రాజెక్టు ద్వారా నీళ్లు ఇవ్వమని ఆయన విజ్ఞప్తి చేశారు. మీరు ఇచ్చిన హామీలు భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, ఇంటి నిర్మాణానికి 4 లక్షలు ఇచ్చి మీరు ఇచ్చిన హామీని నెరవేర్చుకోవాలని ఆయన కోరారు. సాగు భూమిలేని పేద రైతులు, దళితులు, అట్టడుగు వర్గాలకు సంబంధించిన వారు అనేకమంది ఉన్నారు. వారు సాగు చేసుకోవడానికి భూములు ఇవ్వండి. పేదలకు భూములు పంచాలి ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి వారిని ఆదుకోవాలని ఆయన కోరారు. ఇచ్చిన హామీలలో భాగంగా మార్కాపురంను జిల్లా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, యర్రగొండపాలెం మండల కార్యదర్శి నక్కా తిరుపతయ్య, రైతు సంఘం నాయకులు సాంబశివరావు, దోర్నాల మండల కార్యదర్శి విశ్వరూపాచారి, పి తిరుమలయ్య, వై వెంకట శివయ్య, మొగిలి వెంకటేశ్వర్లు, ఎస్కే నూర్జహాన్, పి భూలక్ష్మీ, పి నాగేశ్వరరావు, వై తిరుమలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# షిరిడి సాయిబాబా ఆలయంలో నూతన కార్యవర్గ పరిచయ కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 28)**

కనిగిరి శ్రీ శిరిడి సాయిబాబా దేవస్థానం నందు నూతన కార్యవర్గ పరిచయ కార్యక్రమం, పాత కార్యవర్గ అభినందన కార్యక్రమం ఘనంగా జరిగింది. గత 14 ఏళ్ల నుంచి అధ్యక్షుడు శ్రీ దేవకి సుబ్రహ్మణ్యం వారి కార్యవర్గం చేసిన ధార్మిక, అనేక అభివృద్ధి కార్యక్రమాలు, సాంఘిక సేవా కార్యక్రమాల గురించి సభలోని వక్తలు కొనియాడారు. సభ అనంతరం ఆలయ పూర్వ అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, భాగ్యలక్ష్మి దంపతులను, కార్యదర్శి పెన్నా వెంకటేశ్వర్లుని ఆలయ కార్యవర్గం, ఘనంగా సన్మానించారు. అనంతరం దేవకి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బాబా ఆలయ పునర్నిర్మాణానికి, అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించిన పట్టణ ప్రజలకు,భక్తులకు, సాయి సేవ మహిళా బృందం కృతజ్ఞతలు తెలిపారు. నూతన కార్యవర్గ సభ్యులందరికీ శుభాకాం క్షలు తెలుపుతూ ఆలయ అభివృద్ధికి పాత కొత్త కమిటీలు కలిసి పనిచేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు బోయిళ్ల తిరుపతిరెడ్డి, కుందురు తిరుపతిరెడ్డి, అధ్యక్ష, కార్యదర్శులు కొప్పరపు సత్యాలు, బాలు ఓబుల్ రెడ్డి, ముచ్చర్ల ధర్మారావు, కొలిపర్తి మారుతి, వాగి చెర్ల వెంకటేశ్వర్లు, విసి రామ శాస్త్రి, మాలకొండేశ్వర రావు ప్రసంగించారు. మాకినేని సాయిరాం, శానికొమ్ము తిరుపతిరెడ్డి, మారెళ్ళ ఉమా కాంత్, మండ్ల వెంకటేశ్వర్లు, పల్లా మాలకొండ రాయుడు, పాల్గొన్నారు. గంగిరెడ్డి ప్రసాద్ రెడ్డి, శ్రీరామ్ మురళి వందన సమర్పణ చేశారు.

## చెత్తను ట్రాక్టర్ నిండిన తర్వాతే డంపింగ్ యార్డుకు తరలించాలి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 28)**

ఒంగోలు నగరపాలక సంస్థ కమీషనర్ కె వెంకటేశ్వరరావు నగరపాలక సంస్థలో శానిటేషన్ విభాగము నందు చెత్తను తీసుకుని వెళ్ళు ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రతి చెత్తను తీసుకుని వెళ్లే ట్రాక్టర్ యొక్క బాడీ యొక్క వెయిట్‌ను పెంచాలని ఆదేశాలు ఇచ్చారు. అలానే చెత్తను ట్రాక్టర్ నిండిన తరువాత మాత్రమే ఆ చెత్తను గుత్తికొండవారిపాలెంలోని డంపింగ్ యార్డ్‌కి మాత్రమే తరలించాలని, అలా కాకుండా వేరే చోట్ల పోసినట్లు అయితే వెంటనే ఆ ట్రాక్టర్‌ని అదే రోజు నుంచి ఆపివేయబడనున్నట్లు కమీషనర్ ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులను హెచ్చరించారు. అలానే ట్రాక్టర్లలో చెత్తను తీసుకుని వెళ్తున్నప్పుడు ఆ చెత్తను తప్పనిసరిగా పూర్తిగా పట్టను కప్పి కవర్ చేసుకొని వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని శానిటరీ సూపర్‌వైజర్‌కు తెలిపారు. ప్రతి ఒక్క డ్రైవర్ కూడా తప్పనిసరిగా వాలిడ్ లైసెన్స్ కలిగి ఉండాలని, అలానే ట్రాక్టర్ కూడా తప్పనిసరిగా ఆర్సీ బుక్స్ ఉండాలి అని తెలిపారు. ప్రతి చెత్తని తీసుకువెళ్లు ట్రాక్టర్లుకు తప్పనిసరి ఒంగోలు నగరపాలక సంస్థ అని నేమ్ బోర్డు పెయింట్‌తో రాయించాలని అసిస్టెంట్ కమీషనర్ , శానిటరీ సూపర్వైజర్లకి సూచించారు. లోడర్స్ పని చేస్తున్న వర్కర్స్ అందరూ కూడా తప్పనిసరైన మధ్యాహ్నం 2 గంటల వరకు పనిచేసేవిధంగా చర్యలు తీసుకోవాలి అని తెలిపారు. ట్రిప్ షీట్ ద్వారా ఏ ట్రాక్టర్ ఈని ట్రిపుల్ తిరిగింది అని ప్రతిరోజు సాయంత్రం ఇవ్వవలసిందిగా ఆదేశాలు ఇచ్చారు. ప్రతి ట్రాక్టర్‌కు జీపీఎస్ తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలి అని, ప్రతి రోజు జీపీఎస్ రిపోర్ట్, ట్రిప్ రిపోర్ట్ కంపేర్ చేసి ఏమీ అయినా తేడాలు ఉన్న ఎడల వారిని వెంటనే పనుల నుంచి తొలగించబడును అని కమీషనర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్‌తో పాటు అసిస్టెంట్ కమీషనర్ కొండయ్య, శానిటరీ సూపర్‌వైజర్ పిచ్చిగా, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు, ట్రాక్టర్ల యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## 31న నూతన దివ్యాంగ క్రికెట్ క్రీడాకారుల ఎంపిక కార్యక్రమం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 28)**

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్, ఏసీఏ డిఫరెంట్ ఏబుల్డ్ క్రికెట్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ గౌరవ కార్యదర్శి సాన సతీష్ బాబు ఆదేశాల మేరకు డిఫరెన్ట్ ఏబుల్డ్ క్రికెట్ కమిటీ ప్రతిష్టాత్మకంగా చేపడు తున్న నూతన దివ్యాంగ క్రికెట్ క్రీడాకారుల ఎంపిక కార్యక్రమం ప్రకాశం జిల్లా క్రికెట్ సంఘం సహకారంతో 2025 మార్చి 31వ తేదీ సోమవారం ఒంగోలులోని శర్మ కాలేజ్ గ్రౌండ్ నెట్స్‌లో ఉదయం 9 గంటల నుండి ప్రారంభమౌతుంది. ఈ సెలెక్షన్స్‌లో ఫిజికల్ డిజయిబులిటీ, బ్లైండ్, వీల్‌చెయిర్, డెఫ్ కేటగిరీలకు సంబంధించిన ఉమ్మడి ప్రకాశం జిల్లాలకు చెందిన దివ్యాంగ క్రికెట్ క్రీడాకారులు అర్హులని, కమిటీ చైర్మన్ యడ్లపల్లి సూర్యనారాయణ, సభ్యులు సురవరపు రామన్ సుబ్బారావు, ఇల్లూరి అజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న వారే గాక నమోదు చేసుకోలేని దివ్యాంగ క్రికెట్ క్రీడాకారులకు నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్టు ఉమ్మడి ప్రకాశం జిల్లా దివ్యాంగుల క్రికెట్ విభాగ కన్వీనర్స్ వేల్పుల విజయ్, కసుకుర్తి శివ ప్రసాద్ తెలిపారు. సెలెక్షన్స్‌కి హాజరు అయ్యే ప్రతీ ఒక్క దివ్యాంగ క్రికెట్ క్రీడాకారులు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సదరం సర్టిఫికెట్ కలిగి ఉండాలని లేని వారు అనర్హులని, సెలక్షన్‌కి హాజరయ్యే దివ్యాంగ క్రికెట్ క్రీడాకారులు వైట్ డ్రెస్ కోడ్‌తో ఎవరి కిట్‌తో వారే హాజరువ్వాలని తెలిపారు. నమోదు చేసుకోవాలనుకునే దివ్యాంగ క్రికెట్ క్రీడాకారులు జిల్లా కన్వీనర్స్‌ని 9030912977, 9989807670 నంబర్లులో సంప్రదించాలని తెలిపారు.

## ద్విశతాధిక జాతీయ ఉగాది కవి సమ్మేళనంలో జిల్లా కవులు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 28)**

ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం నెల్లూరులో జరిగిన ద్విశతాధిక జాతీయ కవి సమ్మేళనంలో జిల్లాకు చెందిన కవులు పాల్గొని తమ కవితలు వినిపించారు. వసంతాన్ని స్వాగతిస్తూ, చైత్రాన్ని పలకరిస్తూ ఉగాది ప్రాశస్త్యాన్ని తెలియజేశారు. వీరిని అధ్యయన కేంద్రం సంచాలకులు డాక్టర్ మాడభూషి సంపత్ కుమార్, ఇతర ముఖ్య అతిథులు ఘనంగా సత్కరించారు. ఈ కవి సమ్మేళనంలో జిల్లాకు చెందిన జాలాది మోహన్, మైనంపాటి సాయికుమార్, నెమ్మాని సీతారామ మూర్తి, నెమ్మాని హరిప్రియాదేవి, బంతికట్ల నాగేశ్వర్‌రెడ్డి, మోడీ గర్నెపూడి యోబు, దేవరకొండ ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఆదాలతో మానుగుంట భేటీ

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 28)**



నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్‌రెడ్డితో కందుకూరు మాజీ ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి శుక్రవారం నెల్లూరులోని ఆదాల క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

# ఎస్సీ సెల్ జాయింట్ సెక్రటరీని సన్మానించిన మండల ఎస్సీ సెల్ నాయకులు



**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, మార్చి 28)**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో ప్రకాశం జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాదరెడ్డి దీవెనలతో కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ దీవెనలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ జాయిన్ట్ సెక్రెటరీ కటికల వెంకటరత్నంని దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి ఎస్సీ సెల్ నాయకులు బాలసాని యెహోషువ, గూడూరి విజయరాజులు, తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ పార్క్ ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్







**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 28)**

బాపట్ల మండలం అడవి పల్లెపాలెం గ్రామంలో వి వాటర్ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాస్ రావు, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులకు జరిమానా

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 28)**




జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఉత్తర్వుల మేరకు విసిబుల్ పోలీసింగ్ పోలీసింగ్, వాహన తనిఖీలలో భాగంగా ఒంగోలు ట్రాఫిక్ పోలీసు వారు తనిఖీ చేస్తుండగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిలో 13 మందిని శుక్రవారం స్పెషల్ జేఎస్‌సీఎం మేజిస్ట్రేట్ వీఎస్ రామారావు వద్ద హాజరుపరిచారు. వారిలో 12 మంది వాహనదారులకు రూ.29,000 జరిమానా, ఒక వాహనదారుడికి రూ.5,000 జరిమానా, 2 రోజులు బెయిలు లేని జైలు శిక్షను విధించారని, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ ధరించకుండా వాహనాలు నడపరాదని, ట్రిబుల్ రైడింగ్ చేయరాదని, వాహనాలను అతి వేగంగా నడపరాదని, మైనర్ డ్రైవింగ్ చేయరాదని, వాహనదారులందరూ ఎంవీ యాక్ట్ రూల్స్ పాటించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని తెలిపారు.

# జగనన్నకు ధన్యవాదాలు

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 28)**



వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పార్టీలో అంతర్భాగమని తలచే సోషల్ మీడియా విభాగంలో మహమ్మద్ రావూఫ్ రాష్ట్ర కార్యదర్శిగా తనను నియమించిన జగనన్నకు, అలాగే నాపేరు ప్రతిపాదించిన నెల్లూరు నగర ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. నామీద నమ్మకంతో బాధ్యతాయుతమైన పదవిలో నియమించినందుకు నాశక్తి మేర పార్టీకి సేవచేస్తానని నామీద వుంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని మహమ్మద్ రావూఫ్ తెలిపారు. నా చివరిక్షణం వరకు పార్టీకి నా సేవలందిస్తానని తెలిపారు.

# పెంచిన విద్యుత్ సర్ చార్జీలు రద్దు చేయాలి

**ఇంధన సర్దుబాటు చార్జీలను ప్రభుత్వమే భరించాలి**
**సెకి ఒప్పందం టైమ్ ఆఫ్ డే విధానం రద్దు చేయాలి**
**స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి**
**విద్యుత్ భవన్ వద్ద నిరసన లో పలువురు వక్తలు**




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 28)**

ప్రజలకు పెను భారమైన విద్యుత్ సర్ చార్జీలు, సెకి ఒప్పందం – టైమ్ ఆఫ్ డే అమలు వంటి విధానాలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు, సర్ చార్జీలు, ట్రూఅప్ చార్జీల పేరుతో ప్రజల సంపదను దోచుకుని అదాని వంటి కార్పొరేట్లకు కట్టబెట్టొద్దని పలువురు వక్తలు ప్రభుత్వానికి హితవు పలికారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు విద్యుత్ ఒప్పందాలను వ్యతిరేకించడం, అధికారం చేపట్టాక అవే సంస్కరణలను చేపట్టి ప్రజలపై భారాలు మోపడం రాజకీయ పార్టీలకు అలవాటుగా మారిందని వారు దుయ్యబట్టారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు ఒక రీతిగా, అధికారం చేపట్టాక మరో రీతిగా వ్యవహరిస్తే ప్రజలు చూస్తూ సహించబోరని, తగిన సమయంలో, తగినవిధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. శుక్రవారం స్మార్ట్ మీటర్లు, విద్యుత్ సర్దుబాటు చార్జీలు, సెకి ఒప్పందంరద్దు, విద్యుత్ సంస్కరణలను వ్యతిరేకిస్తూ ఒంగోలు విద్యుత్ భవన్ వద్ద సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆ పార్టీ నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు మాట్లాడుతూ టిడిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 'బాదుడే బాదుడు' పేరుతో స్మార్ట్ మీటర్లను పగుల గొట్టాలని, విద్యుత్ చార్జీలు చెల్లించొద్దని ప్రజలకు పిలుపునిచ్చి, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా అప్పటి ప్రభుత్వంపై కేసులు నమోదు చేయించిన వైనాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అధికారం చేపట్టిన మరుక్షణమే తామిచ్చిన వాగ్దానాలు మర్చిపోయి గత ప్రభుత్వ బాటలోనే నడుస్తుందని విమర్శించారు. చార్జీలు పెంచబోమని, తగ్గిస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చిన టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.15,484 కోట్లు భారం మోపినట్లు విమర్శించారు. సెకితో కుదుర్చుకున్న ఒప్పందం రద్దుపై ప్రభుత్వం ప్రజల్ని మభ్యపెడుతున్నట్లు ఆరోపించారు. శ్రీలంక, పొరుగునున్న తమిళనాడు సెకి తో ఒప్పందాలను రద్దు చేసుకున్న విధంగా చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వం సెకితో కుదుర్చుకున్న ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీవి కొండారెడ్డి మాట్లాడుతూ 2000 లో విద్యుత్ బోర్డును మూడు ముక్కలుగా చేసి మొదటి సారి సంస్కరణలకు శ్రీకారం చుట్టిన చంద్రబాబుకు ప్రజలు బుద్ధి చెప్పిన అంశాన్ని ఆ ప్రభుత్వం మరువకూడదన్నారు. ఆ తర్వాత పదేళ్లపాటు ఏ ప్రభుత్వం కూడా విద్యుత్తు జోలికి పోవడానికి సాహసించలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు పేరుతో అదాని వంటి కంపెనీలకు సంపద చేకూర్చేందుకు గత ప్రభుత్వం చేసుకున్న చీకటి ఒప్పందాన్ని భేషరతుగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్కరణల కారణంగా ఈ 25ఏళ్ళలో లక్ష కోట్ల రూపాయలు అదనపుభారం ప్రజలపై పడినట్లు వివరించారు. కంపెనీలకు లాభాలు చేకూర్చేలా ప్రజలపై భారాలు మోపేలా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నట్లు దుయ్యబట్టారు. ఒక వైపు ఇంధన సర్ ఛార్జీలు, ట్రూఅప్ చార్జీలతో వస్తున్న రెట్టింపు బిల్లులు చెల్లించలేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు 'టైమ్ ఆఫ్ డే 'పేరుతో విద్యుత్ డిమాండ్ ననుసరించి అదనపు భారం మోపే ప్రక్రియను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు పెంపుపై చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణను ప్రభుత్వం గౌరవించలేదని, మొక్కుబడి తంతుగా నిర్వహించి విద్యుత్ ఛార్జీలు పెంచినట్లు ఆరోపించారు. ఈ ప్రక్రియ ప్రభుత్వం కంపెనీలకు మధ్యవర్తిత్వం వహించేదిగా అగుపిస్తుందని ఆరోపించారు. పెంచిన ట్రూ ఆప్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని, ఇంధన సర్దుబాటు చార్జీలను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటు రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షాన విద్యుత్ సంస్కరణలు చేపట్టిన గత ప్రభుత్వాలకు ప్రజలే ఏ విధంగా బుద్ధి చెప్పారో, అదే రీతిలో ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు వి బాలకోటయ్య, కే రమాదేవి, పి కల్పన, నగర నాయకులు తంబి శ్రీనివాసులు, టి.మహేష్, దామా శ్రీనివాసులు, బీవీరావు తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై సిబిసిఐడి విచారణ చేపట్టాలి

**నిందితులను కఠినంగా శిక్షించాలి**
**క్రైస్తవుల మనోభావాలను కాపాడాలి**
**డిఆర్ఓ ఓబులేసుకు వినతి పత్రాన్ని అందించిన ఎంఎస్‌పిఎస్**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 28)**

పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతిని హత్య కేసుగా నమోదు చేసి, సిబిసిఐడి విచారణ చేపట్టాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము సుజన్ మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం ఒంగోలులోని ప్రకాశం భవనంలో జిల్లా రెవిన్యూ అధికారి బి సిహెచ్ ఓబులేసుకు మాదిగ సంక్షేమ ప్రతినిధుల బృందంతో కలిసి సుజన్ మాదిగ వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజమండ్రిలో అనుమానస్పదంగా మృతి చెందిన పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ మరణం సహజ మరణం కాదని, ఉద్దేశపూర్వకంగానే క్రైస్తవ్యాన్ని ఓర్వలేని దుండగులు ఆయనను హత్య చేశారని డిఆర్ఓ కు తెలియజేశారు. క్రైస్తవ బోధకుడైన పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్, గత రెండు రోజుల క్రితం అనుమానస్పద మృతి చెందారని, ఆ మృతి పట్ల పలు అనుమానాలు రేకెత్తించే విధంగా ఉన్నాయని, ఈ కేసుపట్ల రాష్ట్ర ప్రభుత్వం సిబిసిఐడితో విచారణ చేపట్టాలని ఆయనకోరారు. రాష్ట్రంలో క్రైస్తవుల మనోభావాలు దెబ్బ తినకుండా ఉండేవిధంగా, పాలక ప్రభుత్వాలు పనిచేయాలన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం లౌకిక ప్రభుత్వాలు పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో మత ప్రబోధకులపై జరిగే దాడులను ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి, అటువంటి ఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని, లౌకిక రాజ్యం పాలిస్తున్నాం అని చెప్పుకుంటున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం, క్రైస్తవ మతం పట్ల వివక్ష పాటిస్తున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. క్రైస్తవుల ఆవేదనను అర్థం చేసుకోవాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి ఆధ్వర్యంలో తెలియజేస్తున్న ఈ వినతిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, పగడాల ప్రవీణ్ అనుమానస్పద మృతి పట్ల తక్షణమే స్పందించి ఆ కేసును సిబిసిఐడి కి అప్పజెప్పాలని కోరుతున్నామన్నారు. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవులలో మనోధైర్యం నింపిన వారవుతారని, ఈ కేసును సిబిసిఐడికి అప్పజెప్పి క్రైస్తవుల రక్షణకై ప్రత్యేక చట్టాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కోరుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పిఎస్ ప్రతినిధులు కొలకలూరి విజయ్ కుమార్, తేళ్ల జయరాజ్, పత్రా బంగారం, వంశీ, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలపై విద్యుత్ భారాలు ఉపసంహరించుకోవాలి



**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, మార్చి 28)**

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలపై విద్యుత్తు చార్జీల ఇంధన సర్దుబాటు ట్రూ ఆఫ్ చార్జీలు సెస్సులు రద్దు చేయాలని మండల సిపిఎం పార్టీ నాయకులు బడుగు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హనుమంతునిపాడు మండలంలోని నందనవనం విద్యుత్ సబ్ స్టేషన్ దగ్గర శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని, విద్యుత్తు రంగంలో ప్రజా వ్యతిరేక సంస్కరణ అమలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై 32వేల కోట్ల రూపాయలు భారాలు మోపాలని ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అదానీతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న సెకి ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు . గతంలో విద్యుత్ వాడితే వినియోగదారుల బిల్లులు చెల్లించారని, ఆ బిల్లును చెల్లించిన బిల్లులకు విద్యుత్తు నేడు తిరిగి బిల్లులు చెల్లించడం ఇది పేదలను దోచి, పెద్దలకు కట్టబెట్టే కుట్రలో భాగమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు అదనకు భారం వేయమన్న హామీ ఈరోజు నీటి మూటగా మారిందని ఎద్దేవా చేశారు. సంవత్సరము కాలంలోనే ప్రభుత్వంపై వ్యతిరేకత నేటి మధ్యంతర ఎంపీపీ జడ్పిటిసి ఎన్నికల ఫలితాలని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసన వలనే ఈ ఎన్నికల ఫలితాలు వచ్చాయని, ఇప్పటికైనా ఆలోచించుకోవాలని ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మర్శించకుండా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభించకుండా పరిపాలన సాగించాలని వీరు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కత్తి ఏబు, జుటికే ఏలియా, ఎస్ వెలుగొండయ్య, రాములు, వెంకటేశ్వర్లుతో పాటు స్థానిక వినియోగదారులు ఉదయ్ కిరణ్, ప్రణయ్, ఎం శ్రీను, కావేటి వెంకటేశ్వర్లు, ప్రియ ఆనంద్, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుకనిల్వల పెంపుపై చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి**





**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 28)**

రాబోవు వర్షాకాలం దృష్ట్యా ఇసుక రీచ్‌లలో ఇసుక నివ్వల పెంపు పై చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో ఇసుక కొరత లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఇసుక రీచ్‌లో ఉన్న ఇసుక నిలువులపై గనుల శాఖ అధికారులను ఆయన ఆరా తీశారు. గాజులంక 1, జువ్వలపాలెం బీచ్ నుండి ఇసుక తవ్వకాలకు ఇచ్చిన అనుమతులు ముగిసినందున వాటిని రెన్యువల్ చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. గాజులంక 1 బీచ్ లో 50% వరకు ఇసుక తవ్వకాలు చేయడమైనదని, జువ్వలపాలెంలో ఎటువంటి తవ్వకాలు జరగలేదని ఆయన అన్నారు. ప్రస్తుతం గాజులంక 2 బీచ్‌లో 40 వేల టన్నులు ఇసుక నిలువలు మాత్రమే ఉన్నాయని ఆయన తెలిపారు. జూన్ 15 నుండి అక్టోబర్ మాసం వరకు వర్షాకాలం కారణంగా బీచ్ ల నుండి ఇసుక తవ్వకాలు నిలుపుదల చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వర్షాకాలంలో ఇసుక కొరత లేకుండా జిల్లాలో ఇసుక డిమాండ్ మేరకు ముందుగా మే నెలాఖరు నాటికి ఇసుక నిల్వ చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఓలేరు బీచ్ నుండి ఇసుక తవ్వకాలకు అన్ని అనుమతులు ఉన్నందున ఇసుక తవ్వకాలకు చర్యలు తీసుకోవాలని గనుల శాఖ అధికారిని ఆయన ఆదేశించారు. ఓలేరు బీచ్‌లో 74 వేల టన్నుల ఇసుక అందుబాటులో ఉన్నదని ఆయన తెలిపారు. వాటి తవ్వకాలకు సంబంధించి ఏజెన్సీ ఎన్నికకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితులలో వర్షాకాలంలో ఇసుక కొరత లేకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇసుకను జిల్లా అవసరాలకు మాత్రమే వాడుకోవాలని, ఇతర జిల్లాలకు తరలించకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులు ఆదేశించారు. గాజులంక 1, జువ్వలపాలెం బీచ్‌ల రెన్యువల్‌కు సంబంధిత అధికారులతో చర్చించి అనుమతులు పొందాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, ఏడి మైన్స్ రాజేష్ బాబు, జిల్లా రవాణా అధికారి పరంధామరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, ఎస్సీ ఆర్డబ్ల్యూఎస్ అనంతరాజు, రేపల్లె ఆర్డీవో రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్రాభివృద్ధి సాధ్యాసాధ్యాల పై సమలోచనలు

## తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్‌తో జూలకంటి భేటి

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మార్చి 28)**

రెండు దశాబ్దాలుగా మాచర్ల నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడం, మాచర్ల నియోజకవర్గానికి శాసన సభ్యులుగా జూలకంటి బ్రహ్మానందరెడ్డి గెలుపొందడంతో నియోజకవర్గానికి మహర్ధశ పట్టనున్నది. రానున్న రోజుల్లో నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి వైపు పయనించడానికి వడివడి అడుగులు పడుతున్నాయి. ముఖ్యంగా నియోజకవర్గ కేంద్రమైన మాచర్ల పట్టణం నలుదిశలా అభివృద్ధి వికేంద్రీకరణ జరిగేలా ప్రాథమికంగా అవసరమైన మౌళిక వసతులు, సదుపాయాలు, సౌకర్యాలు, ప్రభుత్వరంగ సేవలు, వినోదం, ఆహ్లాదం, క్రీడలు వంటి వాటి వాటిపై స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దృష్టి కేంద్రీకరించారు. ప్రజకు మెరుగైన వైద్యసేవలు, ప్రజా సేవలకు ఒకే ప్రాంగణంలో సమగ్ర ప్రభుత్వ కార్యాలయాలు, వినోదం, ఆనందం, ఆరోగ్యం కోసం రెండు ఎకరాల్లో గ్రీన్ గార్డెన్ పార్క్, వాకింగ్ ట్రాక్, క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించేందకు క్రీడా స్టేడియం వంటి నూతన నిర్మాణాలు చేపట్టేందుకు ఎమ్మెల్యే జూలకంటి సంకల్పిం చినట్లు తెలుస్తోంది. ఇవన్నీ కార్యరూపం దాల్చే దిశగా.. శుక్రవారం వెల్దుర్తి క్యాంపు కార్యాలయంలో మాచర్ల తహశీల్దార్ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషర్ వేణుబాబుతో ఎమ్మెల్యే భేటి అయ్యారు. అభివృద్ధికి సంబంధించిన మౌళిక సదుపాయాల కల్పనకై మాచర్ల గ్రామ కంఠం రెవిన్యూ ల్యాండ్స్ మ్యాప్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. 5 ఎకరాల్లో 100 పడకల ప్రభుత్వాసుపత్రి మాచర్ల ప్రభుత్వాసుపత్రిని 100 పడకలుగా



ఆధునీకరించేందకు కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రతిపాదనలు పంపారు. ఈ మధ్యకాలంలో జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖామాత్యులు సత్యకుమార్, ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్థానిక ఆసుపత్రి అప్ గ్రేడ్ కు సంబంధించిన ప్రతిపాదనలను అందజేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వాసుపత్రి 100 పడకల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిగా అప్ గ్రేడ్ కానున్నది. అలా జరగాలంటే అందుకు అవసరమైన భూమి,మౌళిక వసతులపై దృష్టిసారించాల్సి ఉంది. ఇందుకుగానూ కనీసం 5 ఎకరాల భూమి ఆసుపత్రి అప్ గ్రేడ్ కు అవసరం. ఆసుపత్రి నూతన భవనాలకు, మౌళిక వసతులకు సంబంధించి రెవిన్యూ వారి వద్ద అందుబాటులో ఉన్న భూములను ఎమ్మెల్యే సమీక్షించారు. అలానే సాధ్యమైనంత త్వరలో కావాల్సిన ప్రభుత్వ భూమిని సమీకరించి నిర్మాణాలు చేపట్టే దిశగా అడుగులు పడాలనే చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ కిరణ్ కు ఎమ్మెల్యే సూచించారు.

**10 ఎకరాల్లో క్రీడా స్టేడియం**

రాష్ట్రంలో క్రీడలను అభివృద్ధి చేసి క్రీడాకారులను ప్రోత్సహించాలన్నది ఎన్డీఏ ప్రభుత్వం, ముఖ్మమంత్రి చంద్రబాబు లక్ష్యం. ఈ నేపథ్యంలో మాచర్ల పట్టణ శివారులో ఎక్కడైనా 10 ఎకరాల ప్రభుత్వ భూమిని సమీకరించి, స్టేడియం నిర్మాణం చేసేందుకు ప్రణాళికలు సిద్దం చేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అధికారులకు సూచించారు. తహశీల్దార్, మున్సిపల్ కమీషనర్ భేటిలో దీనిపై ఎమ్మెల్యే ప్రస్తావించారు. స్థానికంగా పట్టణ ప్రజలకు 2 ఎకరాల్లో పార్క్ నిర్మాణానికి కూడా కావాల్సిన భూమి, మౌళిక వసతుల కోసం అవసమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషన్ వేణుబాబుకు ఎమ్మెల్యే సూచించారు. మాచర్ల నియోజకవర్గ సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి వేస్తున్న అడుగులు చూసి.భవిష్యత్తులో మాచర్ల రూపురేఖలు మారిపోవడంలో ఖాయంగా కనిపిస్తుందని ఇప్పటికే రాజకీయ విశ్లేషణలు ఊపందుకున్నాయి. ఎమ్మెల్యేతో భేటి అయిన వారిలో రెవిన్యూ, మున్సిపల్, పీడబ్లుడీ శాఖల అధికారులు ఉన్నారు.

## ట్రూ అప్, సర్ చార్జీల పేరుతో పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 28)**

సిపిఎం ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కోరుతూ మార్కాపురం పట్టణంలోని ఎలక్ట్రికల్ డిఈ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి సోమయ్య మాట్లాడుతూ ట్రూ అప్, సర్ చార్జీ వంటి సద్దుబాటు చార్జీలంటూ ప్రజలపై భారాలు మోపడాన్ని ఆయన ఖండించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని, ఎటువంటి చార్జీలు పెంచమని చెప్పిన కూటమి ప్రభుత్వం మాట తప్పిందని ఆయన అన్నారు. ప్రజలపై విద్యుత్ ఛార్జీల బాదుడు కార్యక్రమాన్ని మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదాని గ్రూప్‌తో చేసుకున్న సెకీ ఒప్పందాలను రద్దు చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ పంపుసెట్లకు ఇండ్లకు స్మార్ట్ మీటర్లను బిగించడం ఎవరి ప్రయోజనం కోసమని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . గతంలో వాడుకున్న విద్యుత్‌కు నేడు బిల్లులు వేసే విధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదానితో సెకీ ఒప్పందాలు అమలు చేయడం అంటే విద్యుత్ రంగ బాధ్యత నుండి ప్రభుత్వ తప్పుకోవడమేనని వెంటనే ఏపీ ప్రభుత్వం సేఖి ఒప్పందాలను రద్దు చేయాలని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ స్మార్ట్ మీటర్లను పగలగొట్టండి అని ప్రజలకు పిలుపునిచ్చిన మంత్రి లోకేష్ బాబు గారు నేడు అధికారంలో వచ్చే వెంటనే అవే స్మార్ట్ మీటర్లను సమర్థించడాన్ని ఆయన వ్యతిరేకించారు. కార్పొరేట్ కంపెనీలకు దాసోహమై ప్రజలపై బారాలకు టిడిపి కూటమి ప్రభుత్వం సిద్ధమైందని ఆయన అన్నారు. ప్రజలపై భారంగా మోపిన విద్యుత్ ఛార్జీలను ఇచ్చిన మాట ప్రకారం రద్దుచేసి అన్ని రకాల సర్దుబాటు చార్జీలను ప్రభుత్వం భరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డీకేఎం రఫీ, పి రుబెన్, కాశయ్య, నన్నేసా, జవాజి రాజు, ఏనుగుల సురేష్, చెన్నకేశవులు, షేక్ నబి రామయ్య, మండల నాయకులు జె నాగరాజు, తిరుపతయ్య పాల్గొన్నారు.

## జీవనోపాధుల ప్రణాళికపై శిక్షణ



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 28)**

మండల సమాఖ్యలో జరుగుతున్న ఎస్‌హెచ్‌జి సభ్యుల వార్షిక రుణ ప్రణాళిక, జీవనోపాధుల ప్రణాళికలను తయారు చేసే పద్ధతిపై విఓఎలు, యానిమేటర్లకు శిక్షణా కార్యక్రమాన్ని స్థానిక వెలుగు కార్యక్రమంలో శుక్రవారం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సెర్ప్ ఎస్‌హెచ్‌జి యాప్ ద్వారా చేసే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమాన్ని డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ నారాయణ పరిశీలించారు. శిక్షణా కార్యక్రమం ద్వారా తెలుసుకున్న వివరాలను, కార్యక్రమం జరిగే విధానం గురించి వీఓఎలను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుజాత, మండల సమాఖ్య అధ్యక్షురాలు, సీసీ,వీఓఎలు పాల్గొన్నారు.

# ఊరూరా టీడీపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండేపోగు రాబర్ట్ (రోబో)



**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, మార్చి 28)**

తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో జరిగే తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, ప్రజా సంకల్ప వేదిక అవినీతి నిరోధక విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి కొండేపోగు రాబర్ట్ కోరారు. మండలంలోని 23 పంచాయితీలలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. 1982వ సంవత్సరంలో అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి అనతి కాలంలోనే సంవత్సరం కాకుండానే అధికారంలోకి రావటం జరిగిందన్నారు. యన్. టి .ఆర్ పేద బడుగు, బలహీనవర్గాలకు ఆశాజ్యోతిగా సంక్షేమ పథకాల సారథిగా అభివృద్ధి కార్యక్రమాల ఆదర్శమూర్తిగా వెలుగొందారని కొనియాడారు. తెలుగుదేశం పార్టీలో నాలుగు సార్లు ముఖ్యమంత్రి పదవి చేపట్టిన నారా చంద్రబాబు నాయుడు విజన్ కలిగిన నాయకుడిగా స్వర్ణాంధ్ర రూపశిల్పిగా ముందుకు సాగుతూ భవిష్యత్ తరాలకు భరోసా కల్పిస్తున్నారని తెలిపారు. అన్నా క్యాంటీన్‌లను పునరుద్ధరించి పేదల ఆకలి తీర్చారని, పెన్షన్ దారులకు ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచారని, దివ్యాంగులకు రెట్టింపు పెన్షన్ ఇచ్చి వారి భవిష్యత్ కు భరోసా కల్పిస్తున్నారని ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకంతో మహిళల మనస్సు గెలుచుకున్నారని తెలిపారు. పారిశ్రామిక రంగానికి ప్రాముఖ్యత కల్పిస్తూ నిరుద్యోగ సమస్యను నిర్మూలించేందుకు కృషి చేస్తున్నారన్నారు. కనిగిరి పట్టణమును కనక పట్టణంగా మార్చుటకు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలిపారు. వలసల నివారణకు పారిశ్రామిక రంగాన్ని పరుగులు పెట్టిస్తూ నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ఉద్దేశంతో బయో గ్యాస్ ప్లాంట్ పి.సి.పల్లి మండలం దివాకరపల్లిలో ఏప్రిల్ 2వ తేదీన శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లను పర్యవేక్షించుటే ఇందుకు నిదర్శనమన్నారు. బైపాస్ రోడ్డు మొదలుకొని మోడల్ స్కూల్ రోడ్డు గన్నవరం బ్రిడ్జి గ్రామాలలో సి.సి రోడ్లు శరవేగంగా పనులు త్వరితగతిన పూర్తి చేయిస్తున్నారని, గతంలో మోపాడు రిజర్వాయర్ అలవలపాడు బ్రిడ్జి చినారికట్ల డబుల్ రోడ్డు , పొగాకు బోర్డు గొర్రెల పెంపకం దారుల మండి ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికే దక్కుతుందని కొండేపోగు రాబర్ట్ కొనియాడారు.

# ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల మన్ననలు పొందాలి

### జిల్లా కలెక్టర్ ఆనంద్

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 28)**

ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు ఎలా చేరుతున్నాయో తెలుసుకునేందుకు ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను సేకరిస్తున్నందున ప్రభుత్వ ఉద్యోగులు సమర్ధవంతంగా పని చేసి ప్రజల మన్ననలు పొందాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో ప్రభుత్వం చేస్తున్న ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం గురించి ముఖ్యమైన శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల అభిప్రాయాలను ఐ వి ఆర్ కాల్స్, క్యూ ఆర్ కోడ్, వాట్సాప్ ల ద్వారా ప్రజల నుంచి తెలుసుకుంటుందన్నారు. పెన్షన్లు, రేషన్, దీపం, అన్న క్యాంటీన్లు, ఎరువులు, విత్తనాలు, పారిశుద్యం, ఆర్ టి సి సేవలు, దేవాలయాలు, వైద్య శాలలు,రోడ్లు, ఇసుక, మద్యం దుకాణాలు తదితర అంశాలపై అభిప్రాయాలను సేకరిస్తుందన్నారు. ప్రభుత్వం నుంచి ప్రజలకు ఎంత మంచి సేవలు అందుతున్నాయో తెలుసుకుని మరింత మెరుగు పరచడానికేగానీ, ఎవరి మీద చర్యలు తీసుకోమని చెప్పారు. ప్రజలకు అందించే వివిధ రకాల సేవలలో ఉన్నటువంటి లోపాలను వారి ద్వారానే తెలుసుకుని సరిదిద్ది మరింత మెరుగ్గా అందించడానికి చేసే ప్రయత్నమే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా ఏయే సేవల్లో వెనుకబడి ఉన్నామో గుర్తించి, మరింత మెరుగ్గా సేవలందించడమే లక్ష్యమన్నారు. ఇందులో ఎవ్వరిని బాధ్యులను చేసి శిక్షించే ఉద్దేశం లేదన్నారు. ప్రభుత్వం అందించే పెన్షన్లు, రేషన్ కార్డ్స్, దీపం-2, వైద్య, రెవిన్యూ, ఆర్ టి సి, దేవాలయాల్లో అందించే సేవలు తదితరాలపై ప్రభుత్వం ఐ వి ఆర్, క్యూ ఆర్, వాట్సాప్ వంటి వివిధ మార్గాల ద్వారా ప్రజల అభిప్రాయం సేకరిస్తుందన్నారు. ప్రతివారం ఒక్కో అంశం మీద నాలుగు వారాల్లో ప్రభుత్వ సేవలన్నింటిపై ప్రజాభిప్రాయాలు సేకరిస్తారన్నారు. ఇందులో అభిప్రాయాలు వెలిబుచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడ తాయన్నారు. ఏదేని ప్రభుత్వ సేవల గురించి ఒకే ప్రాంతం నుండి తరచుగా వ్యతిరేక అభిప్రాయం వ్యక్తమవుతుంటే, స్థానికంగా విచారించి ఆయా శాఖల అధికారులను హెచ్చ రించాలన్నారు. ప్రభుత్వ విధానాల గురించి ప్రజల్లో నమ్మకం కలిగించేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. కేవలం ర్యాంకుల కోసం పనిచేయడం కాకుండా నిజాయితీగా సేవా లోపాలను గుర్తించి, సరిదిద్ది ప్రజలకు సేవలందించాలన్నారు. వైద్యశాలల్లో పేదలకు అందించే సేవలు, పౌర సరఫరాల శాఖ ద్వారా పంపిణీ చేసే నిత్యావసరాలు, ఆర్ టి సి బస్‌ల సమయపాలన, అన్న క్యాంటిన్ల లో అందజేసే పదార్థాల నాణ్యత, దేవాలయాల్లో ప్రసాదాల నాణ్యత తదితరాలపై వచ్చే ప్రజాభిప్రాయానికి అనుగుణంగా తగిన కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. ప్రతి నెల ఈ అంశంపై సమీక్ష చేస్తామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, అడిషనల్ ఎస్ పి సౌజన్య, డి ఆర్ ఓ ఉదయ భాస్కర్ రావు, డి యం హెచ్ ఓ సుజాత, డిసిహెచ్ ఎస్ శేషారత్నం, విద్యుత్ ఎస్ ఇ.విజయన్, డిపిఓ శ్రీధర్ రెడ్డి, జిల్లా ప్రజా రవాణా అధికారి మురళీబాబు, సిపిఓ నరసింహారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బిట్రగుంటలో ఈద్గా, ముస్లిం స్మశాన వాటిక శుభ్రం





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 28)**

బిఎంఆర్యువసేన అధ్యక్షుడు సమీఉల్లా శుక్రవారం మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో నెలరోజులు పాటు ఉపవాసలు ఉండి రంజాన్ రోజు ఈద్గా దగ్గర నమాజు చదువుకొని, ఇబ్రహీం పేటలో ఉన్న ముస్లిం స్మశానా వాటికలో వారి వారి పెద్దల కోసం దువా చేసి వారికి శాంతి చేకూరాలని ఆ అల్లహ్ దగ్గర దువా చేస్తారు. అందులో భాగంగా శుక్రవారం ఈద్గా,మస్లిం స్మశాన వాటిక శుభ్రపరచటం జరిగింది.

## సూర్యలంక పర్యాటక అభివృద్ధికి రూ.97 కోట్లు నిధులు







**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 28)**

బాపట్ల సూర్యలంక సముద్రతీర అభివృద్ధికి బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు కృషి ఫలితంగా సూర్యలంక పర్యాటక అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 97 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి అక్కడి ప్రాంతవాసులు జీవితాల్లో వెలుగులు నింపిన సందర్భంగా సూర్యలంక సముద్రతీరంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్,బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి వారి కృతజ్ఞతలు తెలిపారు అడవి గ్రామ పంచాయితీ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు, అభిమానులు కార్యకర్తలు , స్థానిక ప్రజలు.

## రంజాన్ తోఫా పంపిణీ చేసిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 28)**

నెల్లూరు సంతపేట 49వ డివిజన్ ఈద్గామిట్ట ప్రాంతంలో మజ్జిగ జయకృష్ణారెడ్డి, ఖాదర్ బాషా ఏర్పాటు చేసిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమానికి వైసీపీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి హాజరై తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత వైసీపీ నాయకులతో కలిసి చంద్రశేఖర్‌రెడ్డి 500 మంది ముస్లిం మహిళలకు చీరలు నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసంలో మైనార్టీ సోదర, సోదరీ మణులు, ప్రజలంతా కలిసిమెలిసి ఉండాలని, సమాజ శ్రేయస్సును ఆకాంక్షించి ఉపవాస దీక్షలను ఆచరించడం సంతోషకరమన్నారు. ఈ దీక్షల వలన ముస్లింలు ప్రతి ఒక్కరిలో సేవాగుణం, క్షమాగుణం అలవరుతాయన్నారు. ముస్లిం సోదరులు చేపట్టే ఉపవాస దీక్షలు యావత్ సమాజానికి మొత్తం స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. రంజాన్ సందర్భంగా ముస్లింలు ప్రతి ఒక్కరికి వైసీపీ తోడ్పాటును అందిస్తుందని తెలిపారు. అందులో భాగంగా 49 వ డివిజన్‌లో మజ్జిగ జయ కృష్ణారెడ్డి ఖాదర్ ఆధ్వర్యంలో 500 మంది ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా అందజేయడం సంతోషకరమన్నారు. ఇలా నగర నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ముస్లిం సోదరులకు అండగా నిలిచి రంజాన్ మాసంలో వారికి సహాయ, సహకారాలు అందిస్తూ వస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరూ వైసీపీ కోసం కలిసికట్టుగా పనిచేసి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## తహాఫజ్-ఈ-షరియల్ జమాయత్ ముస్లిం బ్రదర్స్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మార్చి 28)**
తహాఫజ్ ఈ షరియల్ జమాయత్ ముస్లిం బ్రదర్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని మెడికల్ హాల్లో గురువారం రాత్రి ఇఫ్తార్ విందు ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముక్తి అబ్దుల్ రజాక్ సాబ్ హాజరై మాట్లాడుతూ మతాలు వేరైనా అందరికీ దేవుడు ఒక్కడేనని సూచించారు. మానవులంతా సమానమేనన్నారు. హిందూ ముస్లింలు ఐక్యతతో ముందుకు నడవాలన్నారు. కులాలు మతాలు వేరైనా అందరి మాలిక్ ఒక్కడే నని, ఐక్యత కోసం అందరూ పాటుపడాలన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులు అల్లా కోసం ఉపవాస దినాలు చేస్తారన్నారు. ఈ మాసంలో పేదలకు తోచిన సహాయం చేస్తారన్నారు. పేద ధనిక తారతమ్యం లేకుండా ఒకే వరుసలో కూర్చొని, మానవులంతా సమానమేనని అందరి కోసం మంచి జరగాలని అల్లాను ప్రార్థిస్తారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, న్యూటన్స్ విద్యాసంస్థల అధినేత జున్నా శ్రీనివాసరెడ్డి, డాక్టర్ దశరథ్, కాళంగి నాగేశ్వరరావు, అబ్దుల్ కలాం సేవా సమితి అధ్యక్షులు షేక్ పాషా వలి, షేక్ మస్తాన్వలి, సుభాని షారు, ఫారుక్ భాయ్, ఖాన్ భాయ్, అనిఫ్ మేస్త్రి, న్యాయవాదులు షేక్ గౌస్ బాషా, డిప్యూటీ డిఇఓ గాదె రామకృష్ణ, పఠాన్ జాన్ ఖాన్ తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## నూతన విగ్రహ ప్రతిష్ఠకు ఇమ్మడి కాశీనాథ్‌కు ఆహ్వానం



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 28)**
జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయం నందు శ్రీమత్ గణపతి సహిత సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీరామచంద్ర స్వామి వారి శిఖర, కలశ శిలా ధ్వజ నూతన విగ్రహ ప్రతిష్ఠ, మహా కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమానికి జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్‌ని దేవాలయ కమిటీ సభ్యులు శుక్రవారం ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, బెల్లంకొండ గోపి, ఈర్ణపాటి రమణ, కంభం వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## నేర చరిత్ర కలిగిన వారికి కౌన్సెలింగ్





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 28)**
నేర చరిత్ర కలిగిన వారికి పోలీస్ స్టేషన్లో ఎస్ఐ వి వేమన శుక్రవారం సాయంత్రం కౌన్సిలింగ్ నిర్వహించారు. భవిష్యత్తులో ఎలాంటి నేరాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. నేర చరిత్ర కలిగిన వారి వేలిముద్రలు తీసుకుని డేటా బేస్‌లో నిక్షిప్తం చేసినట్లు ఎస్ఐ వేమన తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించిన సిఐ మల్లిఖార్జున్





**(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 28)**
కంభం పట్టణంలో కంభం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మల్లికార్జున్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగరాదని, అలాగే మద్యం తాగి వాహనాలు నడపరాదని తెలిపారు. అనంతరం రోడ్డు ప్రమాదాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే కంభంలో ఈ సందర్భంగా సీఐ మల్లికార్జున మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అలాగే మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, మద్యం సేవించి పట్టుబడితే వారికి జరిమానా లేదా జైలు శిక్ష ఒక్కొక్కసారి రెండు పడవచ్చు అని కంభం సీఐ మల్లికార్జున స్పష్టం చేశారు.

# కార్మికులను గుర్తించడంలో అధికారులు ముఖ్య పాత్ర పోషించాలి

## నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి అనూష







**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 28)**
వెట్టిచాకిరి వ్యవస్థలోని కార్మికులను గుర్తించడంలో రెవెన్యూ అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి అనూష సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లో తిక్కన ప్రాంగణంలో నెల్లూరు, ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, రెవెన్యూ అధికారులకు వెట్టి చాకిరి నిర్మూలన చట్టంపై అవగాహన కోసం సాంఘిక సంక్షేమ శాఖ, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ ప్రతినిధులు శ్యామ్, గంటా ప్రియాంక ఆధ్వర్యంలో వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో అనూష మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలు ఎక్కువగా ఉన్నందున వెట్టి చాకిరి నిర్మూలన చట్టాలపై అవగాహన అవశ్యమన్నారు. కనీస వేతనం చెల్లించకపోవడమే కాకుండా శారీరక శ్రమను దోచుకోవడం, ఆర్థిక స్వేచ్ఛను హరించడం, బందీలుగా పనిచేయించడం వెట్టిచాకిరి కిందకు వస్తాయన్నారు. వెట్టి చాకిరి వ్యవస్థలోని కార్మికులను గుర్తించడంలో అధికారులు ముఖ్య పాత్ర పోషించాలన్నారు. వెట్టిచాకిరి బాధితులను గుర్తించడం తదుపరి తీసుకోవలసిన చర్యలు గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. వెట్టి చాకిరి కార్మికులను గుర్తించి వారికి పునరావాసం కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. చట్టప్రకారం సంబంధిత యాజమాన్యాలపై చర్యలుంటాయన్నారు. రెవిన్యూ, పోలీస్, లేబర్, విద్యా, వైద్య ఇతర శాఖల సమన్వయ కృషితోనే వెట్టిచాకరీ వ్యవస్థ నిర్మూలన సాధ్యపడుతుందన్నారు. ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ ప్రతినిధి గంటా ప్రియాంక వెట్టి చాకిరీ కార్మికులను గుర్తించే విధానాన్ని పి పి టి ద్వారా సోదాహరణంగా వివరించారు. ఇటుకబట్టీలు, రైసుమిల్లులు, హెూటళ్ళు, మద్యం దుకాణాలు, పలు వ్యాపార సంస్థల్లో అధికారులు నిర్వహించే తనిఖీలు ఎంతోమంది అభాగ్యుల జీవిత తలరాతలను మారుస్తుందన్నారు. జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసి వెట్టిచాకిరి నుంచి బాలలను విముక్తి చేసే మంచి కార్యక్రమంలో మానవతాదృక్పథంతో తమవంతు కృషి చేయాలని కోరారు. వెట్టిచాకిరి నుంచి విముక్తి పొందిన బాలురకు ఒక సర్టిఫికెట్ అందించి పునరావాసం కల్పించేందుకు ప్రభుత్వాలు తోడ్పాటు అందిస్తాయని, అనేక సంక్షేమ పథకాలు వున్నాయని ఆమె వివరించారు. సర్టిఫికెట్ ప్రదానం చేసిన కలెక్టర్ వెట్టిచాకిరి నుంచి విముక్తి పొందిన వ్యక్తికి కలెక్టర్ ఆనంద్ చేతుల మీదుగా రిలీజ్ సర్టిఫికెట్‌ను అందజేశారు. కలెక్టరు వారి చాంబర్‌లో ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సభ్యులు, ఆర్డీవో ఆధ్వర్యంలో కలెక్టర్ ఈ సర్టిఫికెట్‌ను అందించారు. బాలల వెట్టిచాకిరి నిర్మూలను మరింత శ్రద్ధతో పనిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, చైతన్యజ్యోతి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు శ్రీనివాసరావు, పలు వ్యాపారసంస్థలు, హెూటళ్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

# ప్రైవేటు చదువులు వద్దు ప్రభుత్వ చదువులే ముద్దు

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి పనులు పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ షేక్



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 28)**
కనిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న నూతన భవన నిర్మాణము ,మరమ్మతు పనులను మున్సిపల్ చైర్మన్(అభివృద్ధి కమిటీ సభ్యులు-పూర్వపు విద్యార్థి) అబ్దుల్ గఫార్ పర్యవేక్షించి కాంట్రాక్టర్, సూపర్వైజర్ షేక్ రసూల్‌కు సలహాలిస్తూ ఈ యొక్క అభివృద్ధి కార్యక్రమం విద్యార్థుల యొక్క చదువులకు ముడిపడిన అంశమని, కావున కాంట్రాక్టర్లు చాలా నాణ్యతగా, త్వరగా నిర్మాణాలను పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1983 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, అప్పటి ఎమ్మెల్యే, మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి చొరవతో ఈ కళాశాలను ఎలాంటి కార్పస్ ఫండ్ చెల్లించకుండా మంజూరు చేయడం జరిగిందని, అప్పుడు కళాశాలను తాత్కాలికంగా పట్టణంలో షెడ్లలో కళాశాల ప్రారంభించి తదుపరి అప్పటి అభివృద్ధి కమిటీ కృషి వలన సుమారు 16 ఎకరముల పొలమును కళాశాల పేరుతో కొనుగోలు చేసి అప్పటి మంత్రి కళా వెంకట్రావు శంకుస్థాపన చేసి నిర్మాణములు పూర్తి కాగానే అప్పటి నుండి కళాశాల ఈ ప్రాంతంలో కొనసాగుతుందన్నారు. కొంత స్థానిక ప్రైవేటు కళాశాలలో పోటీ తత్వంతో ఈ యొక్క కళాశాల అభివృద్ధికి నోచుకోక కళాశాల మూసివేసే పరిస్థితి వచ్చిన సమయంలో ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి చొరవతో ఉన్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంను ప్రారంభించగా విద్యార్థుల అంచలు అంచలుగా అభివృద్ధి కాగా అభివృద్ధిని గుర్తించిన ఎన్ఏసీ అభివృద్ధి నిధులకు ప్రతిపాదనలు పంపగా కళాశాలకు అభివృద్ధికి పి.ఎం.ఉ.ష. పథకం కింద ఐదు కోట్లు మంజూరు కావడం చాలా హర్షదాయకమన్నారు. ఈ మధ్యకాలంలో ప్రస్తుత మన జిల్లా మంత్రి డోలా వీరాంజనేయులు, స్థానిక ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. కావున త్వరగా పనులు పూర్తి చేసి భవనములు ఉపయోగంలోనికి వస్తే ఈ కళాశాలకు పూర్వపు వైభవం మరలా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జె.ఉషారాణి, కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల పెన్షన్ల వెరిఫికేషన్ ప్రక్రియ స్వాగతిస్తున్నాం

### వికలాంగుల హక్కుల పోరాట సమితి

**ప్రకాశం జిల్లా డాక్టర్ అధ్యక్షుడు గుమ్మా రాజయ్య**



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, మార్చి 28)**
ప్రభుత్వం ఇటీవల చేపట్టిన వికలాంగుల పెన్షన్ల వెరిఫికేషన్ ప్రక్రియను సాదరంగా స్వాగతిస్తున్నామని వికలాంగుల హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా డాక్టర్ అధ్యక్షుడు గుమ్మా రాజయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ గుమ్మా రాజయ్య మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ల వెరిఫికేషన్ ప్రక్రియను పారదర్శంగా నిర్వహించి, అనర్హులను తొలగించి, అర్హులకు న్యాయం చేయాలని కోరారు. వైద్యశాఖ అధికారులతో పాటు గ్రామీణాభివృద్ధి అధికారులు నడవలేని వికలాంగులను వారి ఇళ్ల వద్దకు వెళ్లి తనిఖీ నిర్వహించాలని కోరారు. రెండు కాళుచచ్చుబడిన వారిని వైద్యశాలకు రమ్మనడం తగదన్నారు. శారీరక దివ్యాంగులు భగ భగ మండే ఎండల్లో తారు రోడ్లమీద దోగాడుకుంటూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి పూర్తిగా నడవలేని శారీరక వికలాంగులకు, అంధులకు వారి ఇళ్ళవద్ద లేదా గ్రామ సచివాలయాల్లోనే పెన్షన్ల వెరిఫికేషన్ ప్రక్రియను కొనసాగించాలని కోరారు. లేని పక్షంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని రాజయ్య హెచ్చరించారు.

# ముస్లిం మైనార్టీలకు టిడిపి ప్రభుత్వం అండ

### మంత్రి నారాయణ

### నెల్లూరు జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 28)**
ముస్లిం మైనార్టీలకు టిడిపి ప్రభుత్వం అండగా ఉంటుందనీ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక కస్తూరిదేవి గార్డెన్స్‌లో జిల్లా ముస్లిం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ విందులో మంత్రి పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ 2014- 19 లోనే 400 ఏళ్ల చరిత్ర ఉన్న బారాషాహిద్ దర్గాని సుందరంగా తీర్చిదిద్దామన్నారు. అలాగే నగరంలో 43వ డివిజన్లో నిరుపేద ముస్లింలు పెళ్లిళ్లు ఫంక్షన్లు వంటి శుభకార్యాల నిర్వహించుకునేందుకు తన సొంత నిధులతో షాది మందిల్ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఎన్నికలకు ముందు నగరంలోని 54 డివిజన్లో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి పర్యటించిన సందర్భంగా ఆ ప్రాంతంలో మరో షాదిమందిలను నిర్మించాలని సంకల్పించడం జరిగిందన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో 99 లక్షల అంచనాలతో నిరుపేదల కోసం మరో షాదీ మంజిల్ లో నిర్మిస్తున్నామన్నారు. నెల్లూరు నగరంలో ఎమ్మెల్యేగా నా గెలుపు కోసం ముస్లిం మైనార్టీలు అందించిన సహకారం మరువలేనిదని, వారి అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు.ముస్లింల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక పథకాలు తీసుకొచ్చారని చెప్పుకొచ్చారు ప్రజలందరి సహకారంతో నెల్లూరు నగరాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతామని మంత్రి నారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ, ముస్లిం మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు, పలువురు ముస్లిం మత పెద్దలు, టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.







# 21 మంది పోలీస్ అధికారులకు ప్రశంసా పత్రాలు

## సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి









(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 28)

విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొత్తం 21 మంది పోలీస్ అధికారులు సిబ్బందిని శుక్రవారం జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. చిన్నగంజాం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులో నిందితుడికి నేరం జరిగిన 9 నెలల లోపే జీవిత ఖైదు జైలు శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకున్న ఇంకొల్లు సీఐ రమణయ్య, చిన్నగంజాం ఎస్సై రమేష్, కోర్టు కానిస్టేబుల్ నాగేశ్వరరావులను, బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మహిళ హత్య కేసులోని నిందితునికి యావజ్జీవ కారాగార శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకున్న బాపట్ల రూరల్ సీఐ శ్రీనివాసరావు, బాపట్ల రూరల్ కోర్ట్ హెడ్ కానిస్టేబుల్ శివయ్యలను లోక్ అదాలత్ లో రాజీమార్గంలో ఎక్కువ కేసులు పరిష్కరించిన కర్లపాలెం ఎస్సై రవీంద్ర, అద్దంకి సీఐ సుబ్బరాజు, చీరాల వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు లను, సైబర్ నేరాలను ఛేదించడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆర్ఐ శ్రీకాంత్, చీరాల టూ టౌన్ సిఐ నాగభూషణం, అమర్తలూరు ఎస్సై అమరవర్ధన్, సైబర్ సెల్ మహిళా కానిస్టేబుల్ కీర్తి, ఐటీ కోడ్ మహిళా కానిస్టేబుల్ తబిత, ఐటి కోర్ కానిస్టేబుల్ రామ్మోహన్ రావు లను, విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సోషల్ మీడియా సెల్ కానిస్టేబుల్ రాజకుమార్, డిసిఆర్బి కానిస్టేబుల్ సువర్ణరాజు, వెంకటేశ్వర్లులను, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళల సాధికారత, లింగ సమానత్వం చాటే విధంగా వివిధ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించిన ఉమెన్ పిఎస్ సిఐ శ్రీనివాసరావు, మహిళా కానిస్టేబుల్ వెన్నెలలను ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ సెల్ సీఐ శ్రీనివాసులు, ఎస్సై శ్రీనివాసరావులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి స్వయంగా ప్రశంసా పత్రాలు అందజేసినారు.

# రైతులు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్యను నమోదు చేసుకోవాలి

## మండల వ్యవసాయ అధికారిణి బి తిరుమల జ్యోతి





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 28)

మండలంలోని రైతులు వారికి సంబంధించిన ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్యకు తప్పనిసరిగా వ్యవసాయ శాఖ యందు నమోదు చేసుకోవాలని శుక్రవారం మండల వ్యవసాయ అధికారిణి తిరుమల జ్యోతి తెలిపారు. వ్యవసాయం సాగు చేసే ప్రతి రైతుకి ఒక గుర్తింపు సంఖ్య ఇవ్వడం జరుగుతుంది. విశిష్ట సంఖ్య వలన ప్రభుత్వం ద్వారా సబ్సిడీలు వర్తిస్తాయి అన్నారు. ముఖ్యంగా రైతులు ఈ సంఖ్య కోసం నమోదు వేసుకొని తమ ఆధార్ నెంబర్ తో పాటు ఆధార అనుసంధానమైన ఫోన్ నెంబర్, టవర్ పాసు పుస్తకం తీసుకొని వారి గ్రామాల్లో ఉన్న గ్రామ వ్యవసాయ లేక ఉద్యానవన సహాయకులను కలసి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాలి. ఇకనుండి పీఎం కిసాన్ 20 ఇన్స్టాల్మెంట్, వివిధ వ్యవసాయ శాఖ సంబంధించినటువంటి వెల్ఫేర్ పథకాలకు ఈ గుర్తింపు సంఖ్య తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వం ఆదేశించడం జరిగినది. ఉలవపాడు గ్రామంలోని వినాయకుడి గుడి వద్ద వ్యవసాయ శాఖ వారు ఏర్పాటు చేసిన స్టాల్ వద్ద కరేడు, కే రాజుపాలెం గ్రామాలకు సంబంధించిన పొలాలకు విశేష గుర్తింపు సంఖ్య ఇవ్వడం జరుగుతుంది. రైతులు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు.

# వక్ఫ్ బిల్లు సవరణను రద్దుచేయాలి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 28)

పార్లమెంటులో వక్ఫ సవరణ బిల్లును నిరసిస్తూ శుక్రవారం పొదిలిలో ముస్లింలు పెద్దఎత్తున నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం ప్రార్థనల అనంతరం వేలాది మంది ముస్లింలు పెద్దమసీదు నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. వక్ఫ బిల్లు సవరణను రద్దుచేయాలని ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడారు. భారత పౌరులుగా, ఇస్లామిక్ చట్టంపై మా మత విశ్వాసం ఆచరించే హక్కును భారత రాజ్యాంగం మాకు కల్పించిందన్నారు. ముస్లిం పౌరులుగా మేము ప్రతిపాదిత వక్స్ బిల్లు, 2024ను పార్లమెంటరీ చర్చలతోపాటు ఆన్లైన్లో అందుబాటులో ఉన్న అధికారిక వెర్షన్‌లో కొత్త నిబంధనలను తెలుసుకున్నామన్నారు. సవరణల్లో ఇస్లామిక్ వక్స్ వ్యవస్థ యొక్క విలువలు, స్ఫూర్తికి విరుద్ధమని మేము విశ్వసిస్తున్నామన్నారు. బిల్లును ఆమోదించవద్దని భారత ప్రభుత్వన్ని మేము విజ్ఞప్తి చేస్తున్నామని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ముస్లిం పెద్దలు, అన్ని ప్రాంతాల్లోని ముస్లిం సోదరులు పాల్గొన్నారు.






# నంది అవార్డు అందుకున్న గుమ్మా పద్మజా యల్లేష్ యాదవ్





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, మార్చి 28)

మెగా హెల్పింగ్ ఫౌండేషన్ చైర్మన్ పి.శిరీష రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన జాతీయ ప్రతిభా పురస్కారాలు-2025లో భాగంగా ప్రకాశం జిల్లా దోర్నాలకు చెందిన ధీరజ్ శ్రీకృష్ణ ఫౌండేషన్ పేద ప్రజలకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన సందర్భంగా ఫౌండర్స్ గుమ్మా పద్మజ యల్లేష్ యాదవ్‌కు బంగారు నంది అవార్డుని బహుకరించారు. సినీ నటులు బాబు మోహన్, యాక్టర్ సూర్యలు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై వారికి ఈ అవార్డుతో పాటు గోల్డ్ మెడల్ అందజేసి ఘనంగా సన్మానించారు.

# ఫార్మర్ రిజిస్ట్రీని త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు



(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, మార్చి 28)

మండలంలోని చిలంకూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఫార్మర్ రిజిస్ట్రీ ,భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా వినియోగం సమావేశానికి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, సహాయ వ్యవసాయ సంచాలకులు, దరిశి, బాలాజీ నాయక్ హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులందరూ విశిష్ట సంఖ్యను కలిగి ఉండాలని, ఇలా కలిగి ఉంటే భవిష్యత్తులో వచ్చే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు సబ్సిడీలు సక్రమంగా అందుతాయని రైతులకు తెలియజేశారు. అదేవిధంగా ముఖ్యంగా పీఎం కిసాన్ లబ్ధిదారులు ముందస్తుగా ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ నందు నమోదు చేయించుకోవాలని, దీనివలన తదుపరి విడత నగదు జమకి ఎటువంటి ఆటంకం కలగదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు, దరిశి, బాలాజీ నాయక్ మాట్లాడుతూ వేసవి కాలం సమీపిస్తున్న వేళ రైతులంతా ఖాళీగా ఉన్న పంట పొలాలలో మట్టి పరీక్షలు చేయించుకొని మట్టి పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువులను వాడుకోవాలని తెలిపారు. ఇలా ఎరువుల వినియోగం వాడటం వలన రైతుకు పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీను, కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు రవికుమార్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సోలార్ కంపెనీకి జీవో విడుదల చేయడం దారుణం

## మాజీ ఎంపీటీసీ సభ్యుడు మిరియం శ్రీనివాసులు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 28)



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సోలార్ కంపెనీ వారికి కరేడు గ్రామానికి చెందిన 8300 పై చిలుక ఎకరాలకు సంబంధించి జీవో విడుదల చేయటం దారుణమని మాజీ ఎంపీటీసీ సభ్యుడు మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తపరిచారు. భారీ పరిశ్రమకు 69 వేల కోట్లతో పరిశ్రమ ఏర్పడుతుంటే అందుకుగాను 49 వేల కోట్లు సబ్సిడీ ఇవ్వటం ఏమిటని ప్రశ్నించారు పరిశ్రమల పేరుతో వేల ఎకరాలు బడా పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టడం రైతులను దగా చేయటం ఏమిటని ప్రశ్నించారు. ప్రాణాలైనా అర్పిస్తాం కానీ సెంటు భూమి ఇవ్వబోమని తెలిపారు కరేడు నుండి బిగినపల్లి గ్రామం వరకు వేల ఎకరాల అవసరమా అని ప్రశ్నించారు. గ్రామ సభలు పెట్టకుండా రైతుల ఆమోదం లేకుండా జీవోలు జారీ చేయడం ఏమిటి అని ప్రశ్నించారు. రైతుల ఆమోదం లేకుండా భారీ పరిశ్రమలు ఏ విధంగా ఏర్పాటు చేస్తారని అన్నారు. రైతులు కోర్టులను ఆశ్రయించే విధంగా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని పచ్చని పంట పొలాలలో పరిశ్రమలు ఏర్పాటు చేయమని ఏ చట్టము చెప్పలేదని అన్నారు. భూములు పరిశ్రమలు ఇచ్చి రైతులు ఉన్న డబ్బులు ఖర్చు పెట్టుకుని భవిష్యత్తులో అనాధలుగా మిగలరని ప్రశ్నించారు. ముందుగా రైతుల భూములను తీసుకొని తరువాత గ్రామం ఖాళీ చేయమని చెప్పే విధంగా కుట్రపూరితంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని శ్రీనివాసరావు తీవ్రంగా విమర్శించారు. త్వరలో కరేడు గ్రామంలో ప్రజలతో భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ఉద్యమ కార్యచరణను ప్రకటిస్తామని శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రజల మనోభావాలను గౌరవిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకునే విధంగా ప్రయత్నం చేయాలని లేనియెడల తీవ్ర ప్రతిఘటన తప్పదని తెలిపారు.

# ఉపాధి హామీ పథకం కూలీల బకాయిలు చెల్లించాలి

## సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యం రమేష్





(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 28)

ఉపాధి హామీ పథకం కూలీల బకాయిలను తక్షణం చెల్లించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యం.రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం పొదిలి మండలంలోని జవ్వలేరు, అక్కచెరువు గ్రామాల్లో ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు. పనులను పరిశీలించిన రమేష్ మాట్లాడుతూ వంద రోజులు పూర్తిగాని కుటుంబాలు క్రిస్మస్ ముందు నుంచి పనులు చేస్తున్న నేటికీ బిల్లులు చెల్లించలేదన్నారు.గ్రామాలలో పనులు లేకుంటే కుటుంబ జీవనం కోసం కల్పించే ఉపాధి హామీ పథకంలో ప్రభుత్వాలు మూడు నెలల పైగా నిధులు విడుదల చేసి బిల్లులు చెల్లించుకుంటే ఎలా జీవించాలన్నారు. స్టేషనరీ నిధులు లేక కూలీ ఎంత పడిందో తెలుసుకునే పే స్లిప్స్ ఇవ్వలేని దుస్థితిలో ఉపాధిహామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న తీరు సిగ్గుచేటన్నారు. ఫలితంగా ఉపాధి హామీ పథకం పనులకు స్వయంగా కూలీలను దూరం చేసి పథకాన్ని నిర్వీరం చేస్తుందన్నారు. జువ్వలేరులో వంద రోజులు పూర్తికాని కుటుంబాలు ఉన్నా పనులు ఆగిపోయాయన్నారు. పెరుగుతున్న ఉపాధి కూలీ దినాలు, వేతనాలకు అనుగుణంగా కేంద్ర బడ్జెట్ లో కేటాయింపులు పెంచకుండా కోత కోయడం వలన సకాలంలో బిల్లులు రావడంలేదన్నారు. వ్యవసాయసంక్షోభంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధిలేక అర్ధాకలితో జీవిస్తున్న కుటుంబాలకు ఉపాధి హామి పథకం పనులు కొంత ఊరట నిస్తున్నాయన్నారు. ఈపథకానికి ప్రస్తుతం కేటాయిస్తున్న దానికంటే 50 శాతం నిధుల కేటాయింపు పెంచాలన్నారు. ప్రతి కుటుంబానికి పనిదినాలను 200 రోజులకి పెంచి రోజు కూలీని 600 రూపాయలకి పెంచాలన్నారు. పట్టణ ప్రాంతాలలోను ఉపాధిహామీ పథకం పనులను ప్రారంభించాలన్నారు. 15రోజుల దాటిన బిల్లులకు వడ్డీతో సహ కలిపి చెల్లించాలన్నారు. పెండ్లి అయిన జంటను ప్రత్యేక కుటుంబంగా పరిగణించి పనిదినాలను పెచాలన్నారు. పనులు చేసిన వారందరికి పేస్లిప్స్ ఇవ్వాలన్నారు. పై సమస్యలు పరిష్కరించకుంటే ఏప్రిల్ 10 తర్వాత ఉద్యమించాల్సి వస్తుందన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## అబ్దుల్ కలాం ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు

### ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ సమన్వయకర్త నామన శివన్నారాయన



(షణ్ముఖ వెలుగు, కర్లపాలెం, మార్చి 28) అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ ప్రెసిడెంట్, గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు. కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాత ఇస్లాం పేటలో 12 మంది నిరుపేద మహిళలకు ఎంవిరాజుపాలెంలో 12 మందికి నూతన దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన శివన్నారాయన పాల్గొని మహిళలకి చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు చిలకల సురేంద్ర, పిట్లవానిపాలెం మండల అధ్యక్షుడు హుస్సేన్ బేగ్ (దాదా), జిడుగు రాజేష్, ఇక్కుర్తి చక్రపాణి, సిగిరిశెట్టి సంజయ్ నాయుడు, కొండపాటూరు వీరాంజనేయులు, ఆశీర్వాదం, హైదరాబాద్ సుభాని, షేక్ బహదూర్ బాష, షేక్ హాబీబ్, షేక్ ఇబ్రహీం, షేక్ జిలాని, పఠాన్ కరిముల్లా, మహబూబ్ ఖాన్, శ్రీనివాసరెడ్డి, ప్రభాస్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువులు వాడాలి







(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 28) పొదిలి మండలం మాదాలవారిపాలెం గ్రామ సచివాలయ పరిధిలో దర్శి వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కె. బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో రైతులకు భూసార పరీక్షల గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కె.బాలాజీ నాయక్ మాట్లాడుతూ మట్టి పరీక్షల వలన భూమిలో కర్బన శాతం, ఉదజని సూచిక,లవణ సూచికతో పాటు వివిధ పోషకాల పరిమాణం తెలుస్తుంది అని రైతులకు వివరించారు అలానే భూసార పరీక్షల ఆధారంగా లోపాలను గుర్తించి రసాయన ఎరువులు వాడాలని సూచించారు. అలాగే మట్టిలో కర్బన శాతం పెంచుటకు విరివిగా సేంద్రీయ ఎరువులు వేయాలని తెలిపారు. అలాగే మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువులు పొలంలో వేసి కలియదునిన్నట్లయితే భూసారం పెరుగుతుందని వివరించారు. అలానే రైతులు మండలంలో ఏర్పాటు చేసిన కందికొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వివిధ ప్రభుత్వ పథకాలు రాయితీలో పొందేందుకు ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంత పొందాలని తెలియపరిచారు.


## వైసీపీ సీనియర్ నాయకుడు గజ్జల పెద్ద వెంకటేశ్వర్లు మృతి

### పరామర్శించిన వెంకటేశ్వరరెడ్డి



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 28) మండలం కోటపాడు పంచాయతీ బాలిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు గజ్జల పెద్ద వెంకటేశ్వర్లు(65) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ కొండపి నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, పెద వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానం హుండీ లెక్కింపు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 28) శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానం నందు నేడు స్వామి వారి హుండీ లెక్కింపులో రెండు నెలల 25 రోజులకు గాను రూ.6,33,102ల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గొలమారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో మార్కాపురం దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ బి నాగమల్లేశ్వర రాజు పర్యవేక్షణలో నిర్వహించారు. లెక్కింపు కార్యక్రమంలో శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారి మహిళా భక్త బృందం మహిళలు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం విషయంలో అలసత్వం వహించకూడదు

### బాపట్ల పురపాలక సంఘ పరిధిలో వార్డులు సందర్శించిన మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 28) బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డుల నందు శుక్రవారం ఉదయం మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి పర్యటించారు. స్థానిక చీలు రోడ్డు వద్ద పారిశుద్ధ్య పనులను స్వయంగా పర్యవేక్షించారు. వార్డుల నందు నిర్వహిస్తున్న పారిశుధ్యం గురించి సంబంధిత సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. పారిశుధ్యం విషయంలో అలసత్వం వహించకూడదన్నారు. డోర్ టు డోర్ కలెక్షన్ తప్పనిసరిగా చేయాలన్నారు. ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రామకృష్ణాపురం నందు నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైనేజీ పూడికతీత పనులను స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం సూర్యలంక రోడ్డులోని అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. క్యాంటీన్ పరిసరాలను ఎప్పుడు శుభ్రంగా ఉంచాలని స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులో ఉంచాలని అన్నారు. వేసవి దృష్ట్యా తాగునీటి సరఫరా విషయంలో ఇబ్బందులు లేకుండా ఉన్న చూడాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. దిగువ ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా తప్పనిసరిగా నీటి సరఫరా చేయాలన్నారు.



# బట్టేపాటికి ఘన సన్మానం





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 28) రాష్ట్ర వైసీపీ రైతు విభాగం అధికార ప్రతినిధిగా నియమితులైన పార్టీ సీనియర్ నాయకులు బట్టేపాటి నరేందర్ రెడ్డి వైయస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ మేరకు శుక్రవారం నెల్లూరులోని మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కార్యాలయంలో నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, మల్లు సుధాకర్ రెడ్డి, యేసునాయుడు, షేక్ మొయిద్దీన్, ఐరెడ్డి సుబ్బారెడ్డి, స్వర్ణ జీవన్ ప్రసాద్, బోయల ఆదిరెడ్డి, షేక్ నవాబ్ జాన్, నాగా శ్రీనివాసులురెడ్డి, కొండేటి నరసింహారావు, చెరుకూరు మధు, షేక్ సందానిభాష, షేక్ అల్లాబక్షు, బెల్లంకొండ వెంకయ్య తదితరులు ఉన్నారు.

# వైసీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా బట్టేపాటి నరేంద్రరెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 28) నెల్లూరు రాంజీ నగర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ కార్యాలయంలో వైసీపీ నెల్లూరు సిటీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని కోవూరు నియోజకవర్గ వైసిపి నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధిగా నియమితులైన బట్టేపాటి నరేంద్రరెడ్డి కలిశారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సూచనల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధిగా బట్టేపాటి నరేంద్రరెడ్డి నియమించిన సందర్భంగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆయనకు అభినందనలు తెలిపి భవిష్యత్‌లో మరింత ఉన్నత శిఖరాలను అధిష్టించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జొన్నవాడ దేవస్థానం చైర్మన్ మవులూరు శ్రీనివాసులురెడ్డి, కోవూరు నియోజకవర్గ వైసీపీ ఇంటలెక్చువల్స్ ఫోర్ విభాగ అధ్యక్షులు కొండ్లపూడి శ్రీనివాసులురెడ్డి, కోవూరు నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు బిడదవోలు రూప్ కుమార్‌రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు షేక్ షబ్బీర్, దిలీప్, సుమంత్, కిషోర్, విష్ణు పాల్గొన్నారు.





## జనసేన చలివేంద్రం ప్రారంభం





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 28) ప్రజల దాహార్తిని తీర్చేందుకు పవన్ కళ్యాణ్ సొంత నిధుల నుంచి 20 లక్షల రూపాయలు వాటర్ స్కీం ఎంప్లాయిస్ బకాయిలు చెల్లించి,వారి నిరసనలు ఆపి ప్రజలు దాహార్తిని రాజమహేంద్రవరం లో తీర్చిన మా పవన్ కళ్యాణ్ స్ఫూర్తి తో సగర్వంగా నడుస్తామని తెలిపారు జనసేన నాయకులు కిషోర్ గునుకుల తెలిపారు. జనసేన ఎనిమిదో డివిజన్ నాయకులు గుర్రం కిషోర్ , కళ్యాణ్ ఆధ్వర్యంలో ఆర్ఎస్ఆర్ స్కూల్ ప్రాంగణంలో ప్రజలకు దాహార్తిని తీర్చే విధంగా చలివేంద్రం ఏర్పాటు చేశారు. మొదటి రోజు పదో క్లాస్ పరీక్షలు రాసి వస్తున్న విద్యార్థులకు శీతల పానియాలని అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు. 8వ డివిజన్ నాయకులు గుర్రం కిషోర్,కళ్యాణ్ ఆధ్వర్యంలో ఆర్ఎస్ఆర్ స్కూల్ నందు మంచినీటి చలివేంద్రం ఏర్పాటు చేసి మొదటి రోజు శీతల పానీయాలను అందిస్తున్న మా నాయకులకు అభినందనలు. ప్రజలకు సేవ చేయడానికి వచ్చిన జనసేన పార్టీ ప్రజల మన్ననలు పొందింది. రానున్న రోజుల్లో కార్పొరేషన్ లిమిట్‌లో మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేస్తాం అని తెలిపారు.

## మానవత్వం చాటుకున్న మంత్రి కందుల దుర్గేష్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 28) బాపట్లకు సమీపంలో రహదారిపై ట్రాక్టర్, బస్సు ఒకదానికొకటి ఢీకొన్న ఘటనలో పలువురికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ అదుపు తప్పి కాలువలోకి దూసుకు వెళ్లింది. కాగా బాపట్ల పర్యటనకు వెళ్తుండగా ప్రమాద ఘటన చూసి కాన్వాయ్ ఆపి క్షతగాత్రుల చెంతకు వెళ్లి మంత్రి కందుల దుర్గేష్ పూర్తి సమాచారం తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు దగ్గరుండి మంత్రి సాయం చేసి గాయాలపాలైన వారిని దగ్గరుండి ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రులకు ధైర్యం చెప్పి స్థానిక ఆస్పత్రికి ఫోన్ చేసి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అదృష్టవశాత్తు ప్రాణనష్టమేమీ జరగలేదని మంత్రి దుర్గేష్ తెలిపారు.

## పదోన్నతితో మెరుగైన సేవలందించాలి

### ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 28) జిల్లా పోలీసు కార్యాలయంలోని పరిపాలనా విభాగంలో పని చేస్తున్న అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎస్కే ఎండీ ఉస్మాన్ బాషా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పదోన్నతి పొంది శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఉస్మాన్ బాషాకు అభినందనలు తెలిపారు. పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని, ఇకపై మరింత నిబద్ధతగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పదవి పోలీస్ శాఖలో చాలా కీలకమైనదని, పరిపాలనా వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. పదోన్నతి పొంది ఏవో ఈగల్, డీజీపీ ఆఫీస్, మంగళగిరికి బదిలీపై వెళ్లి అక్కడ ఆఫీస్‌లో కూడా సిబ్బందికి ఉత్తమ సేవలు అందించాలని, వృత్తి జీవితంలో మరిన్ని పదోన్నతులు, పేరు ప్రఖ్యాతలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ (అడ్మిన్) కె నాగేశ్వరరావు, ఏవో రామ్మోహన్‌రావు, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

# వేగేశన ఫౌండేషన్‌తో రంజాన్ తోఫా పంపిణీ

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 28) పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేగేశన ఫౌండేషన్ చైర్మన్,బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, వేగేశన ఫౌండేషన్ ద్వారా శుక్రవారం బాపట్ల నియోజకవర్గంలో ఉన్న మసీదులలో ఉండే ఇమామ్‌లు, మౌజన్ లకు రంజాన్ తోఫా పంపిణీ చేసి అందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ.. రంజాన్ పండుగ యొక్క ముఖ్య ఉదేశ్యం లేనివారికి సహాయం చేయడం, శాంతి సౌభ్రాత్వం, అందుకే ఆ దేవుడు నాకు ఇచ్చినంతలో ఇలా ముస్లిం సోదరులకు అండగా నిలుస్తుంది అని అన్నారు. మా వేగేశన ఫౌండేషన్ ద్వారా గత తొమ్మిదేళ్ళుగా రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు,ఇమామ్ లు, మౌజన్ లకు రంజాన్ తోఫాలు అందించడంతో పాటు మసీదుల అభివృద్ధికి ఆర్థిక సహాయం చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, పిట్టలవాని పాలెం మండల అధ్యక్షులు అప్జల్, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి ఫరీద్ మస్తాన్, యూనిట్ ఇన్ ఛార్జ్ ఖాన్, కాలేషా, తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.





